నేటి దినపత్రిక
# సూర్య
శనివారం 17 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

జగ్గయ్యపేట చరిత్రలో..
# అద్భుత ఘట్టం
## ఘనంగా తిరంగా ఆవిష్కరణ



- ఉదయభాను నేతృత్వంలో గవర్నర్ చేతుల మీదుగా
- మువ్వన్నెల జెండా ఆవిష్కరణ
- 150 అడుగుల ఎత్తులో రెపరెపలాడుతున్న జాతీయ జెండా
- తిరంగా పార్కుగా నామకరణం
- జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయం
- దేశ ప్రజల గుండెల్లో ఆయన చిరస్థాయిగా నిలిచిఉంటారు
- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉంది
- రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో/జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్**
భారతదేశ జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య సేవలు చిరస్మరణీయమని.. దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటారని రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అన్నారు. మిగతా 2లో

మెగా డీఎస్సీ పేరుతో
## వంచించారు



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పాదయాత్రలో అడిగినవాళ్ళకీ అడగనివాళ్లకీ హామీలు గుప్పించిన జగన్ రెడ్డి పాలనలోకి వచ్చాక అన్ని వర్గాలను క్షోభకు గురి చేశారని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ శుక్రవారం విమర్శించారు... భవిష్యత్తుపై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. 2

## తాగునీరు కలుషితం కానివ్వొద్దు

- ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహించాలి
- నగరంలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి
- మున్సిపల్ అధికారులను ఆదేశించిన
- జిల్లా కలెక్టర్ ఆదేశం



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వాంతులు, విరోచనాలతో ప్రజలు ఇబ్బంది పడకుండా అవసరమైన పారిశుద్ధ్య పనులు చేపట్టడంతో పాటు త్రాగునీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు నీటి పరీక్షలు చేపట్టి శుద్ధి నీటిని సరఫరా చేసేందుకు అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని డీఆర్సీ సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ, మెడికల్ కాలేజీ ప్రొఫెసర్లు, నగరపాలక సంస్థ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, ప్రభుత్వ ల్యాబ్‌ల మిగతా 2లో...

ఓటింగ్ శాతం పెంచడానికి
## సహకారం అందించండి

- రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరిన జిల్లా కలెక్టర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో ఓటింగ్ శాతం పెంచడానికి తమ వంతు సహకారం అందించాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ నగరంలోని మిగతా 2లో...

టీడీపీ అధినేత చంద్రబాబు నివాసంలో..
## రాజశ్యామల యాగం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నివాసంలో శుక్రవారం రాజ శ్యామల యాగం చేపట్టారు. శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ యాగం జరగనుంది. ఇందులో భాగంగా మొదటి రోజు జరిగిన పూజా కార్యక్రమాలు, యాగ క్రతువులో చంద్రబాబు నాయుడు, భువనేశ్వరి పాల్గొన్నారు. 50 మంది రిత్వికులు యాగ నిర్వహణలో పాల్గొన్నారు. రాజశ్యామల యాగంలో భాగంగా మూడు రోజుల పాటు పలు రకాల పూజలు, క్రతువులు నిర్వహించనున్నారు. ఆదివారం పూర్ణాహుతితో యాగం ముగియనుంది.



(మొదటిపేజీ తరువాయి)

## మెగా డీఎస్సీ పేరుతో వంచించారు

23 వేల ఉపాధ్యాయ ఉద్యోగాలను భర్తీ చేస్తూ మెగా డిఎస్సీ ప్రకటిస్తామని చెప్పారు... ఇప్పుడు ముఖ్యమంత్రి సలహాదారులే అసలు డీఎస్సీ ఎందుకో చెప్పండి అని దబాయించడం వైసీపీ మోసాన్ని వెల్లడిస్తోందన్నారు. డీఎస్సీకి సిద్ధం అవుతున్న అభ్యర్థులు, గ్రూప్ 2 ఉద్యోగార్థుల ఆందోళనలు, వారు పార్టీకి అందించిన విజ్ఞాపనలను పవన్ కళ్యాణ్ దృష్టికి నాయకులు శుక్రవారం సాయంత్రం తీసుకువచ్చారు. గ్రూప్ 2 పరీక్షను ఈ నెల 25న నిర్వహిస్తామని చెప్పారని... అదే రోజు బ్యాంకు పి.ఓ. ఉద్యోగాలకు మెయిన్స్ ఉందని, ఏ మాత్రం ప్రణాళిక లేకుండా ఏపీపీఎస్సీ షెడ్యూల్ ఇవ్వడంపై నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారని నాయకులు తెలిపారు. ఈ అంశాలపై పవన్ కళ్యాణ్ స్పందిస్తూ "కృష్ణా జిల్లా పర్యటనలో భాగంగా అవనిగడ్డ వెళ్లినప్పుడు డీఎస్సీకి సిద్ధం అవుతున్న యువకుల ఆవేదన తెలుసుకున్నాను. అలాగే పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు సన్నద్ధమైన వాళ్ళు ఇబ్బందులుపడుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఆ ఉద్యోగాలకు ప్రకటన వచ్చి ఏడాది దాటినా ఇప్పటికీ నియామకాలు చేయలేదు. నిరుద్యోగుల ఆందోళనను గుర్తించే మనసు ఈ పాలకులకు లేదు. ఏటా జాబ్ క్యాలెండర్ ఇస్తామన్నారు. ఈ హామీని కూడా గాలికొదిలేశారు. ఏరు దాటి తెప్ప తగలేసిన ఈ పాలకులకు నిరుద్యోగుల ఆందోళన ఎలా ఉందో మన పార్టీ తరఫున తెలియచేద్దాం. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేన పార్టీ భరోసా ఇస్తుంది. త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుంది" అని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు..

## ఓటింగ్ శాతం పెంచడానికి సహకారం అందించండి

వారి చాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ గత జనవరి నెల 22వ తేదీన తుది ఓటర్ల జాబితా ప్రచురణ అయిన తర్వాత 21,880 ఫారం 6, 7, 8 దరఖాస్తులు అందాయన్నారు. వాటిని క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి విచారణ జరిపి ఎన్నికల సంఘం నిబంధనల మేరకు 9,612 దరఖాస్తులను పరిష్కరించామని అందులో 8,603 దరఖాస్తులను అంగీకరించామని, 1,009 దరఖాస్తులను తిరస్కరించడం జరిగిందన్నారు. ఇంకా 12,268 దరఖాస్తులు వివిధ దశల్లో పెండింగ్లో ఉన్నాయన్నారు. వాటన్నిటిని కూడా త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతిరోజు తెలుగు కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత ఈఆర్వోలతో సమీక్షిస్తున్నామన్నారు. ఓటర్ల జాబితా స్వచ్ఛత కోసం బూత్ స్థాయి అధికారులు ఓటర్లను విచారిస్తున్నారన్నారు. జిల్లాలో ఓటర్లుగా నమోదైన వారు ఓటర్ల జాబితాలో వారి పేరును ఒకసారి పరిశీలించుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులు కూడా వారి పరిధిలో విస్తృతంగా ఓటరు తమ ఓటు ఉందా లేదా చూసుకునేలా ప్రోత్సహించాలన్నారు. ఓటర్ల నమోదు ప్రక్రియ ఇంకా కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండి అర్హత కలిగి ఇంకను ఓటరుగా నమోదు కాని వారు ఎవరైనా సరే ఉంటే వెంటనే ఓటరుగా నామినేషన్లు వేసే తేదీ వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకునేలా యువతీ యువకులను చైతన్యపర్చాలన్నారు. గర్భిణీ స్త్రీలు, బాలింతలు, దివ్యాంగుల కోసం పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక వసతులను కల్పించడంతోపాటు వారికి ఓటు వేసేందుకు వీలుగా ప్రత్యేక వరుసను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలను అతిక్రమించి నిబంధనలకు విరుద్ధంగా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా అధిక సంఖ్యలో దరఖాస్తులను ఆన్లైన్లో గాని, భౌతికంగా గాని అందజేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. కలెక్టర్ వారి కార్యాలయం ప్రాంగణంలో మోడల్ పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేశామని అందులో ఈవీఎం, వీవిప్యాట్ అవగాహన కల్పిస్తున్నామని ఎవరైనా సరే ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె చంద్రశేఖర రావు, వైఎస్ఆర్సిపి, తెలుగుదేశం బిజెపి, ఐ ఎన్ సి, సిపిఐ ఎం, బీఎస్పీ ప్రతినిధులు షేక్ శిలార్ దాదా, ఎస్ యశ్వంత్, దాసు, దిలీప్ కుమార్, పివి గజేంద్రరావు, అబ్దుల్ మతిన్, కొడాలి శర్మ, సౌదాద్ బాలాజీ, కలెక్టరేట్ ఎన్నికల విభాగం పర్యవేక్షకులు దుర్గా కిషోర్, శ్యామ్ పాల్గొన్నారు.

## సీసీ డ్రైన్‌కు శంకుస్థాపన చేసిన మచిలీపట్నం నియోజకవర్గ ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు)



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** శుక్రవారం స్థానిక 33వ డివిజన్‌లో గడప గడప నిధులతో సుమారు 5.77 లక్షల రూపాయలతో 270 మీటర్ల సీసీ డ్రైన్ కు నియోజక ఇంచార్జ్ పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయలక్ష్మి, శీలం భారతి, 33వ డివిజన్ కార్పొరేటర్ అస్గర్, డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇంచార్జ్లు, కో ఆప్షన్ సభ్యులు, నగర పాలక సిబ్బంది, వైస్సార్సీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగ్గయ్యపేట చరిత్రలో అద్భుత ఘట్టం



(మొదటిపేజీ తరువాయి)

జగ్గయ్యపేట మున్సిపాలిటీ పరిధిలోని 31వ వార్డు, విష్ణుప్రియనగర్ తిరంగా పార్కులో శుక్రవారం జరిగిన 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ పాల్గొని.. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ అబ్దుల్ నజీర్ సతీమణి సమీర నజీర్, ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని), ఎమ్మెల్సీ ఎం.అరుణ్‌కుమార్, జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు, జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు. పింగళి వెంకయ్య మనుమడు జీవీఎన్ నరసింహం దంపతులు ప్రత్యేక అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటుచేసిన సభలో గవర్నర్ అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ దేశంలో అతి ఎత్తయిన 418 అడుగుల జాతీయ పతాకం అటారీ-వాఘా సరిహద్దు వద్ద ఉందని.. ఇప్పుడు చారిత్రక ఔన్నత్యం కలిగిన జగ్గయ్యపేటలో 150 అడుగుల జాతీయ జెండాను ఆవిష్కరించినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఉమ్మడి కృష్ణా జిల్లాకు చెందిన పింగళి వెంకయ్య జాతి గౌరవానికి ప్రతీక అయిన జాతీయ పతాకాన్ని రూపొందించడం మనందరికీ గర్వకారణమని పేర్కొన్నారు. 1918 నుంచి 1921 వరకు జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో పింగళి వెంకయ్య జెండా ప్రస్తావన తీసుకొచ్చారని.. ఎట్టకేలకు మహాత్మా గాంధీ ఆశయాలు, ఆకాంక్షలకు అందిపుచ్చుకొని వెంకయ్య రూపొందించిన జెండా మన జాతీయ పతాకమైందని వివరించారు. 75 ఏళ్ల స్వాతంత్ర్య సంబరాలను పురస్కరించుకొని నిర్వహించిన ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని.. ఈ సందర్భంగా పింగళి వెంకయ్యకి దేశమంతా ఘన నివాళులు అర్పించినట్లు తెలిపారు. ప్రజల్లో దేశభక్తిని ఐక్యతను పెంపొందించేందుకు ఈ కార్యక్రమాన్ని ఇటీవల గొప్పగా నిర్వహించుకోవడం జరిగిందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోదీ వికసిత్ భారత్ సంకల్ప సిద్ధి దిశగా దేశ ప్రజలకు పిలుపునిచ్చారని... 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా నిలబెట్టేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఆయన స్పష్టం చేశారని పేర్కొన్నారు. చారిత్రక ఔన్నత్యానికి నిలయంగా ఉన్న జగ్గయ్యపేట ప్రాంతంలో 150 అడుగుల ఎత్తయిన జాతీయ పతాకాన్ని ఏర్పాటుచేయడంలో విశేష కృషిచేసిన శాసనసభ్యులు సామినేని ఉదయభానుకి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేస్తున్నట్లు గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని) మాట్లాడుతూ తెలుగుజాతి గర్వపడేలా ఇంత గొప్పగా కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా ఆనందం కలిగిస్తోందని పేర్కొన్నారు. భిన్న భాషలు, మతాలు, సంస్కృతీ సంప్రదాయాలకు నెలవైన భారత దేశ ప్రజలను జాతీయ పతాకం ఐక్యంగా ఉంచుతోందని.. అంత గొప్పదైన 150 అడుగుల జాతీయ పతాకాన్ని జగ్గయ్యపేటలో ఆవిష్కరించడం సంతోషకరమన్నారు. జాతీయ పతాక రూపకర్త అయిన పింగళి వెంకయ్య మన తెలుగు వ్యక్తి కావడం మన అదృష్టమన్నారు. సుందర జగ్గయ్యపేట లక్ష్యంగా అయిదేళ్లుగా స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను గొప్ప కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. పింగళి వెంకయ్య వంటి స్వాతంత్ర్య వీరుల త్యాగాలను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను చేపడుతున్న శాసనసభ్యులు సామినేని ఉదయభానుకు అభినందనలు తెలియజేస్తున్నట్లు ఎంపీ కేశినేని శ్రీనివాస్ అన్నారు. జగ్గయ్యపేట శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను మాట్లాడుతూ ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితంగానే మనకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు లభించాయని.. పింగళి వెంకయ్య వంటి మహనీయులను స్మరించుకుంటూ ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జగ్గయ్యపేట నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు ఆంధ్రప్రదేశ్ గేట్ వే ప్రాంతంలో 150 అడుగుల ఎత్తయిన జాతీయ జెండాను రాష్ట్ర గవర్నర్ చేతులమీదుగా ఆవిష్కరించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, వేమవరపు రామదాసు, అయ్యదేవర కాళేశ్వరరావు వంటి మహనీయులు ఈ ప్రాంతానికి చెందినవారని చెప్పుకునేందుకు గర్వంగా ఉందన్నారు. ఘన చరిత్ర కలిగిన జగ్గయ్యపేట ప్రాంతాన్ని అన్ని విధాలా మరింత అభివృద్ధి చేసేందుకు కృషిచేస్తున్నట్లు ఎమ్మెల్యే సామినేని ఉదయభాను తెలిపారు.

జగ్గయ్యపేట మునిసిపల్ ఛైర్మన్ రంగాపురం రాఘవేంద్ర మాట్లాడుతూ జగ్గయ్యపేటలో దేశభక్తిని చాటిచెప్పేలా ఇంత గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నిజాయితీకి నిలువెత్తు నిదర్శనమైన రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా 150 అడుగుల జాతీయ జెండా ఆవిష్కరణ జరగడం గొప్ప విషయమన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ 150 అడుగుల త్రివర్ణ పతాక ఆవిష్కరణ జరిగిన ఈ రోజు గొప్ప రోజని... తెలుగుజాతికి, ఎన్‌టీఆర్ జిల్లాకు లభించిన అదృష్టమని పేర్కొన్నారు. జెండా వెంకయ్యగా గుర్తింపు సాధించిన మన పింగళి వెంకయ్యని స్మరించుకుంటూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం జరిగిందన్నారు. జాతీయ పతాక ఆవిష్కరణ చేసిన రాష్ట్ర గవర్నర్‌కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను కృషి ఫలితమే ఈ త్రివర్ణ పతాకమని పేర్కొన్నారు. జాతీయ జెండా ఔన్నత్యాన్ని కలెక్టర్ డిల్లీరావు సభలో క్షుణ్ణంగా వివరించారు.

### పింగళి వెంకయ్య కుటుంబ సభ్యులకు ఘన సత్కారం

150 అడుగుల జాతీయ పతాక ఆవిష్కరణ మహోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్.. ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి పింగళి వెంకయ్య మనుమడు జీవీఎన్ నరసింహం దంపతులను ఘనంగా సత్కరించారు. అదే విధంగా జగ్గయ్యపేట అభివృద్ధిలో సీఎస్ఆర్ నిధుల ద్వారా భాగస్వాములవుతున్న కేసీపీ సిమెంట్స్, అల్ట్రాటెక్, రామ్‌కో, కొహాన్స్ లైఫ్ సైన్సెస్ తదితర సంస్థల ప్రతినిధులను సత్కరించారు. కార్యక్రమంలో 31వ వార్డు కౌన్సిలర్ గింజపల్లి వెంకటరావు, ఆర్‌డీవో సాయిబాబు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీరు కలుషితం కానివ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి)

అధి కారులతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరితో కలసి సమీక్ష నిర్వహించారు. జీజీహెచ్ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ మాట్లాడుతూ డీహైడ్రేషన్ కు వెళ్ళి డయాలసిస్ స్టేజీకి కొద్ది మంది వెళ్ళి వున్నారని, పెద్ద వయస్సు వారని, వారు బయట మందులు వాడడం వలన డయాలసిస్ స్టేజ్ కు వెళ్లారని జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. అలాగే వెంటిలేషన్ పై ఎవరు లేరని జిల్లా కలెక్టర్ అడిగిన ప్రశ్నకు తెలియజేశారు. ఆసుపత్రిలో ఐదు డయాలసిస్ యూనిట్లు ఉన్నాయని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు. వాంతులు, విరోచనాలతో ఆసుపత్రిలో చేరిన పేషెంట్లకు వారు పూర్తిగా కొలుకునే వరకు జాగ్రత్తగా చికిత్స అందించాలని, అర్బన్, రూరల్ కేసులకు వేరువేరుగా చికిత్స అందించాలని జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య శాఖాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వే నిర్వహించడానికి వైద్య ఆరోగ్య శాఖ, సచివాలయ ఉద్యోగులతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇంటింటి సర్వే బృందాలు ప్రతి ఇంటికి వెళ్ళి అవగాహన కల్పించడంతో పాటు, అస్వస్తతగా వున్న వారిని గుర్తించి చికిత్స నిమిత్తం సమీప వైద్యశాలకు తరలించాలన్నారు. ఇంటింటి సర్వేలో ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకోవాలని, గతంలో ఏదైనా రోగానికి చికిత్స తీసుకున్నారా లేదా అని అడిగి తెలుసుకోవాలన్నారు. వాంతులు, విరోచనాలతో అస్వస్థతకు గురైన వారు ఆర్ఎంపి డాక్టర్ల వద్దకు వెళ్ళకుండా దగ్గరిలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు, జీజీహెచ్ కు వెళ్ళి చికిత్స చేయించుకోవా లన్నారు. ఇంటింటి సర్వే బృందాలు అస్వస్థత లక్షణాలున్న వారిని గుర్తించి వారు మందులు వాడుతున్నారా లేదా? సరైన చికిత్స తీసుకుంటున్నారా లేదా అని నిరంతరం పర్యవేక్షిస్తూ వుండాలన్నారు. ఇంటింటి సర్వేలో ఒక్క ఇంటిని కూడా మిస్ చేయకుండా



పక్కగా సర్వే చేపట్టలని సూచించారు. నగరంలోని అన్ని ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా త్రాగునీటిని క్లోరినేషన్ చేసి అందిస్తున్నామని జీయంసీ అధికారులు జిల్లా కలెక్టర్ సూచించారు. కాలువల్లో మురుగునీరు సక్రమంగా పారేలా చర్యలు తీసుకోవాలని జీయంసీ అధికారులకు జిల్లా కలెక్టర్ సూచించారు. వాంతులు, విరేచనాలతో ఆసుపత్రిలో చేరిన పేషెంట్ల ప్రభావిత ప్రాంతాలలో వాటర్ శ్యాంపల్స్ టెస్ట్ చేయించాలని, టెస్ట్ రిపోర్ట్ అందేవరకు ట్యాంకర్లతో మంచి నీటి సరఫరా చేయాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ డైరెక్టర్ డా. శోభారాణి, డియంఅండ్ హెచ్ ఓ డా. విజయలక్ష్మి, ఆర్ బి ఎస్ కె కో ఆర్డినేటర్ డా. శ్రావణ బాబు, ఆర్ ఎం ఓ డా. సతీష్, డిపియండి డా. రత్నమన్మోహన్, డా. ఎల్. జయాలక్ష్మి ప్రొ. మైక్రో బయాలజీ, బయాలజిస్ట్ ఎన్. ఎం.ఎస్. రావు, ఆర్. చంద్రిక అసోసియేట్ ప్రొఫేసర్ మెడిసన్, డా. ఈ. ఇజ్రాయిల్ అసిస్టెంట్ ప్రొఫేసర్, డిసిహెచ్ ఎస్ డా. కె. సుబ్రమ్మణ్యం, ప్రిన్సిపల్ గుంటూరు మెడికల్ కాలేజీ డా. టి. కె. రెడ్డి, నగరపాలక సంస్థ ఈఈ కె. కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే





**చందర్లపాడు, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** మండలంలోని కేతవీరుని పాడు – గుత్తవారిపాలెం డా" వై.యస్.ఆర్. ఎత్తిపోతల పథకాన్నిఎంపీ కేశినేని నాని, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ఎమ్మెల్యే మాట్లాడుతూ నాబార్డ్ నిధులు రూ.34.50 కోట్ల వ్యయంతో నిర్మించిన ఎత్తిపోతల పథకం ద్వారా.. ఆయకట్టు 5,225 ఎకరాలకు సాగునీరు అందుతుంది.కేతవీరుని పాడు –గుత్తవారిపాలెం ఎత్తిపోతల పథకం ద్వారా దాదాపు 10 గ్రామాలు.. కంచల, అడవిరావులపాడు, మునగాలపల్లి ముప్పాళ్ళ, చందాపురం, కేతవీరుని పాడు, మేడిపాలెం, బొబ్బిళ్ళపాడు, గుత్తవారిపాలెం గ్రామాల పంట పొలాలకు సాగునీరు అందుతుంది.పోలవరం ప్రాజెక్టును పూర్తిస్థాయిలో ప్రారంభించి.. రైతుల పాలిట బాంధవుడులా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి.. ఆయన తనయుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో పోలవరం పనులు వేగవంతంగా సాగుతున్నాయి. పోలవరం ప్రాజెక్టుని కేవలం దోపిడీ కోసమే వాడుకున్న వ్యక్తి చంద్రబాబు నాయుడు.. నీటిపారుదల శాఖ మంత్రిగా పనిచేసిన దేవినేని ఉమా నందిగామ రైతాంగానికి చేసింది ఏమీ లేదు.స్వర్గీయ దేవినేని వెంకటరమణ తర్వాత.. రైతాంగం పై దృష్టిపెట్టి.. రైతుల మేలు కోసం.. నందిగామ నియోజకవర్గ అభివృద్ధి కోసం.. పనిచేస్తున్న ఏకైక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు మాత్రమే.. దేవినేని వెంకటరమణ తర్వాత పాలించిన తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు నందిగామకు చేసిందేమీ లేదు.మంచి చేసే వాళ్ళకే మద్దతు ఇవ్వాలి.. అభివృద్ధి చేసిన వారినే ఆశీర్వదించాలి.. నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు అలుపెరగని కృషి చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పలు గ్రామాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



## రైతులకు ప్రధాని మోడీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలి..

**కృత్తివెన్ను ఫిబ్రవరి 16 మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మోడీ గతంలో సంయుక్త కిసాన్ మోర్చా రైతు సంఘ నాయకులకు లిఖితపూర్వకముగా ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని కృష్ణాజిల్లా రైతు సంఘం కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. శుక్రవారం కృత్తివెన్ను ప్రధాన సెంటర్లో రైతు సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ తక్షణమే రైతు సంక్షేమం, రైతుల అభివృద్ధి, రైతుల హామీలను నెరవేర్చే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు పోరాటం చేస్తూనే ఉంటామని పేర్కొన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం చూపిస్తున్న కఠిన వైఖరిని అందరూ ఖండించాలని పిలుపునిచ్చారు. రైతు బాగుంటేనే దేశం బాగుంటుందని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం సీనియర్ నాయకుడు నెక్కంటి నాగేశ్వరరావు, గుండుపల్లి నాగరాజు, వంగా వడ్డీకాసులు, అంకాని శ్రీనివాసరావు, ఎద్ది సత్యనారాయణ వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు బొడ్డు నాగరాజు, నాగిశెట్టి కృష్ణమూర్తి, సిఐటియు నాయకులు కే డేవిడ్, బలగం సుబ్బారావు తదితర నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా గోవిందరాజులు



**పెడన మేజర్ న్యూస్ :** మండలం గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం అధ్యక్షుడిగా పరస గోవిందరాజులు ఎన్నికయ్యారు ఈ మేరకు గ్రామ రెవెన్యూ అధికారుల సమావేశం శుక్రవారం తహశీల్దార్ వారి కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశం కృష్ణా జిల్లా జాయింట్ సెక్రటరీ ఎండీ మౌలాలి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పెడన గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ప్రెసిడెంట్‌గా పరసా గోవిందరాజులు, వైస్ ప్రెసిడెంట్‌గా కట్టా వీరబాబు, గౌరవ అధ్యక్షులుగా రుద్ర గనేశ్వరావు, కార్యదర్శిగా శాకిరుల్లా, జాయింట్ కార్యదర్శి గా అంకాలరావు, ట్రెజరర్‌గా భద్రం, మెంబర్స్‌గా పార్వతి రత్న కుమారి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో పెడన మం డల గ్రామ రెవెన్యూ అధికారులు,వీఆర్వో ప్రసాదు, తదితరులు పాల్గొనడం జరిగినది.

## వార్షిక ఫైరింగ్ సాధన ప్రక్రియ ప్రాక్టీసులో జిల్లా ఎస్పీ



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** వార్షిక ఫైరింగ్ సాధనలో భాగంగా మంగినపూడిలో గల జిల్లా ఫైరింగ్ రేంజ్ ను సందర్శించి తర్ఫీదు పొందుతున్న ఎఆర్ పోలీసు అధికారులు, సిబ్బందికి



ఫైరింగ్ ప్రక్రియ గూర్చి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఫైరింగ్ ప్రాక్టీస్ చేసే సిబ్బందిలో ఉత్సాహాన్ని, మనోధైర్యాన్ని నింపారు. వార్షిక ఫైరింగ్ జరగుతున్న నేపథ్యంలో ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకొని, ఫైరింగ్‌లో ఉన్న అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. ప్రతి ఒక్క బుల్లెట్టు టార్గెట్ (లక్ష్యం) వైపే బుల్ పడే విధంగా తర్ఫీదు పొందాలని సూచించారు. శాంతి భద్రతల పరిరక్షణలో సాయుధ దళ పోలీసుల సేవలు చాలా కీలకమని, అదేవిధంగా అందుబాటులో ఉన్న సాంకే తిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని జిల్లా పోలీసు శాఖ యొక్క ఉన్నతి కోసం ముందడుగు వేయాలని సూచించారు. కొత్తగా వచ్చిన ఆయుధాల గురించి పూర్తి స్థాయిలో తర్ఫీదు పొంది, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానంను వినియోగించుకొని అత్యవసర సమయాలలో ప్రజల, ప్రభుత్వ, ధన, ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలని సూచించారు. అనంతరం ఎస్పీ అధికారులు, సిబ్బందికి ఫైరింగ్ గురించి దిశా నిర్దేశం చేశారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరిచిన అధికారులను, సిబ్బందిని అభినందించారు.

## ప్రమాద బాధితులకు దుస్తులు పంపిణీ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అగ్ని ప్రమాద బాధితులకు లలితాదేవి చారిట్రబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో నిత్యవసర సరుకులు, దుస్తులు పంపిణీ చేశారు. ఈ నెల 12 వ తేది అవనిగడ్డ శివారు వసుమట్ల కాలనీలో విద్యుత్ షాట్ సర్కిట్ కారణంగా రెండు గృహాలు అగ్నికి ఆహుతి అయిన విషయం పాఠకులకు విధితమే. శుక్రవారం బాధితులను చారిట్రబుల్ ట్రస్ట్ ట్రస్టీ అయిన ముమ్మారెడ్డి కృష్ణారావు బాధిత కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పి వంట సామాగ్రి, దుప్పట్లు, చీరలు, నిత్యవసర సరుకులు, నగదు ఆర్ధిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు ఎం.పి.టి.సి సభ్యులు బొప్పన బాణు, పులిగడ్డ గ్రామ జనసేన పార్టీ అధ్యక్షులు మండలి ఉదయ్, వార్డు సభ్యులు అడపా ప్రభాకర్, కమ్మిలి సాయి, భార్గవ, కమతం నరేష్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## 7 అప్ కోసం సిద్ధం అవుతున్న రష్మిక మందన్న - అనిరుధ్ రవిచందర్




**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** వేసవి అంతా ప్రేక్షకులకు ఆహ్లాదకరమైన అనుభవాలు అందించాలనే తమ నిబద్ధతకు అనుగుణంగా, క్లియర్ రిఫ్రెషింగ్ డ్రింక్, 7అప్, ఆహ్లాదకరమైన మలుపుతో వినియోగదారుల కు వైవిధ్యమైన అనుభవాలను మళ్లీ పునరావిష్కరించడానికి సిద్ధపడింది. ఈ పానీయాల బ్రాండ్, తమ బ్రాండ్ అంబాసిడర్లు, రష్మిక మందన్న అనిరుధ్ రవిచందర్లతో కలిసి ఒక సరికొత్త ప్రచారాన్ని తీర్చిదిద్దింది. పెప్సికో ఇండియా, కోలా 8 & ఫ్లేవర్స్ కేటగిరీ లీడ్, శైలజా జోషి మాట్లాడుతూ, "క్లియర్ కేటగిరీలో రిఫ్రెష్మెంట్ యొక్క అతిపెద్ద కేటగిరీ డ్రైవర్గా మరింత ప్రభావం చూపుతూ, 7అప్ తనను తాను అత్యుత్తమ రిఫ్రెష్మెంట్ ఛాంపియన్ గా ఉంచడానికి సిద్ధంగా ఉంది. స్పైసీ ఫుడ్, 7అప్ రెండింటి పట్ల వినియోగదారులలో లోతుగా పాతుకుపోయిన ప్రేమను స్వీకరించడం చేస్తున్నది, 7అప్ తో వినియోగిస్తున్నప్పుడు ఆహార అనుభవాన్ని సమం చేయడానికి బ్రాండ్ తన ప్రయాణాన్ని ప్రారంభించింది. 'కార సారమ్ ఈట్, 7అప్ రిపీట్' అనే ప్రచారం బోల్డ్, స్పైసీ యొక్క అందమైన సమ్మేళనాన్ని హైలైట్ చేయడానికి కళాత్మకంగా తీసుకోబడింది. రిఫ్రెష్ తో రుచులు సంపూర్ణంగా సమతుల్యం చేయబడ్డాయి. ఈ ప్రచారాన్ని ఏడాది పొడవునా ముందుకు తీసుకెళ్లడానికి మేము సంతోషిస్తున్నాము. రష్మిక అనిరుధ్ ప్రచారాన్ని చమత్కారమైన కొత్త చిత్రం ద్వారా ప్రారంభించినందుకు సంతోషిస్తున్నాము.. "అని అన్నారు.

## నేషనల్ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్‌తో ఫ్లిఫ్ కార్ట్ భాగస్వామ్యం

**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** భారతదేశంలోని స్వదేశీ ఇ-కామర్స్ మార్కెట్ ప్లేస్ అయిన ఫ్లిప్ కార్ట్, నేషనల్ స్కిల్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ (ఎన్ఎస్ఎసి)లు విద్యార్థులు ఔత్సాహిక అభ్యర్థులు ఇ- కామర్స్, రిటైల్ వేర్ హౌసింగ్ రంగాలలో వృత్తిని కొనసాగించేందుకు అవసరమైన విలువైన నైపుణ్యాలను పొందేందుకు వీలుగా అవగాహన ఒప్పందం (ఎంఓయు) చేసుకున్నాయి. ఈ ఎంఓయూ ప్రకారం, అభ్యర్థులకు శిక్షణ, నైపుణ్యం, అదనపు నైపుణ్యం అందించటం తో పాటుగా ఈ రంగాలలో బాధ్యతలను చేపట్టేందుకు ఫ్లిప్ కార్ట్ సర్టిఫై చేస్తుంది. ఈ సందర్భంగా ఎన్ఎస్ఈసి డైరెక్టర్ వేద్ మణి తివారీ మాట్లాడుతూ, "పరిశ్రమలకు అనుగుణంగా ఆచరణాత్మక ఉద్యోగ నైపుణ్యాలతో సన్నద్ధం చేసేందుకు ఎన్ఎస్డిసి చేస్తున్న ప్రయత్నాల్లో ఈ ఎంఒయు ఒక ముఖ్యమైన మైలురాయి. ఫ్లిప్ కార్ట్ కలిసి, భారతదేశ ఇ-కామర్స్, రిటైల్ లాజిస్టిక్స్ రంగాలలో విజయం సాధించడానికి అవసరమైన నైపుణ్యాలతో అభ్యర్థులకు సాధికారత కల్పించడం మా లక్ష్యం. ఉద్యోగార్ధులకు వారి ఎంపికకు తగిన ఉపాధిని పొందడంలో సహాయపడటానికి మేము ఈ భాగస్వామ్యం ను దేశమంతటికీ తీసుకువెళ్ళాలని ప్రణాళిక చేస్తున్నాము..." అని అన్నారు. ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వ విద్య, నైపుణ్యాభివృద్ధి వ్యవస్థాపకత శాఖా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, ఎంఎస్డిఈ కార్యదర్శి అతుల్ కుమార్ తివారీ, ఎన్ఎస్ఎసి 'సిఓఓ వేద్ మణి తివారీ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ నెక్స్ట్




**విజయవాడ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** బ్లెండర్స్ ప్రైడ్ గ్లాస్‌వేర్ ఫ్యాషన్ నెక్స్ట్ యొక్క ప్రత్యేక ప్రివ్యూలో హైదరాబాద్ నగరం అత్యంత ఆకర్షణీయమైన ఫ్యాషన్ ప్రదర్శనను చూసింది. ఇది డిజైనర్ జెజె వాలయా యొక్క బ్రిడ్జ్-టు-లగ్జరీ లైన్ జెజెవి కపుర్తలా, ప్రముఖ నటులు మృనాల్ ఠాకూర్, జిమ్ సర్భ్ తో ఫ్యాషన్ యొక్క సరి కొత్త రూపం యొక్క సంగ్రహా వలోకనం అందించారు. గ్లోబ ల్ ట్రెండ్‌ల నుండి ప్రభావాలను ప్రదర్శిస్తూ, ఫ్యాషన్ నెక్స్ట్ 2024 అభివృద్ధి చెందుతున్న ఫ్యాషన్‌లో అగ్రస్థానంలో ఉన్న మూడు ప్రత్యేకమైన థీమ్‌ల చుట్టూ క్యూరేట్ చేయబడింది. వాండర్ లూక్స్, హాలిడే వేర్‌లో లగ్జరీ ఫ్యాషన్ ప్రభావాన్ని, గ్లాస్ అండ్ గ్లామ్, అధిక ఫ్యాషన్‌లో గ్లామర్ యొక్క ఆధునిక వివరణను, ఇంటర్‌గ్లామాటిక్, ఫ్యూచరిజం స్ఫూర్తితో ఫ్యాషన్‌ను సూచిస్తుంది.

**CHANGE OF NAME**

I, shalem (old name ) Praveen , resident of D.No.8-94 Palaparru, Pedanandipadu, Guntur District. AP My name has been changed from Shalem (old name) to Sanjay (New name) Hence forth I am being called as Sanjay for all purpose .

# మావి గొంతెమ్మ కోరికలు కాదు...

**మేము దాచుకున్న డబ్బులే ఇవ్వండి**

**బ్యాంకుల దృష్టిలో ఎగవేతదారులుగా ముద్ర వేయించుకున్నాం...**

**మాది ఆకలి పోరాటం...**

**రాష్ట్ర జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు**






**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు నిరసన ప్రదర్శనలు చేస్తున్నది గొంతెమ్మ కోరికలు తీర్చమని ప్రభుత్వాన్ని అడిగేందుకు కాదని, ప్రభుత్వం వద్ద తాము దాచుకున్న డబ్బులు తిరిగి ఇవ్వమని మాత్రమే అడుగుతున్నామని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ బండి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిల విడుదల కోసం చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం బందరు రోడ్డు లోని రవాణా శాఖ కార్యాలయ ప్రాంగణంలో ఉద్యోగులు చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఇందులో భాగంగా రవాణా శాఖ కార్యాలయం ఆవరణలో ఉన్న రాజ్యాంగ నిర్మాత బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి తమ ఆవేదనకు కారణమైన సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ఇచ్చిన హక్కులలో నిరసన తెలియజేయడం కూడా ఒక హక్కుగా ఉందన్నారు. ఉద్యోగులు చేస్తున్న ఈ నిరసన ప్రదర్శనలు వారి ఆకలి పోరాటంలో భాగమేన్నారు. ఏ ప్రభుత్వానికి సహకరించని స్థాయిలో ఇప్పటివరకు ఈ ప్రభుత్వానికి ఉద్యోగులు వివిధ స్థాయిల్లో సహకరించారన్నారు. ఉద్యోగులు తమ కుటుంబ అవసరాల కోసం వివిధ రూపాల్లో బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించకపోవడం వల్ల బ్యాంకులు ఉద్యోగులను ఎగవేత దారులుగా ప్రకటించే పరిస్థితి వచ్చిందన్నారు. గత నాలుగేళ్లుగా ఒక్క డిఏ కూడా ఇవ్వని ఏకైక ప్రభుత్వం ఇదేనన్నారు. తాము దాచుకున్న సొమ్ములతో ప్రభుత్వం పథకాల రూపంలో ప్రజలకు పంచడం సమంజసం కాదన్నారు. ఎంతోమంది ఉద్యోగుల కుటుంబాలలో ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు వైద్య చికిత్స చేయించుకునేందుకు కూడా అవకాశం లేని దుస్థితి నెలకొందన్నారు. ప్రైవేట్ హాస్పిటల్స్ నిర్వాహకులు వైద్య సేవలు అందించేందుకు నిరాకరిస్తున్నారన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రకటించే పి ఆర్ సి లో కూడా ఉద్యోగులకు అన్యాయం చేసిన చరిత్ర స్వాతంత్రానంతరం ఏ రాష్ట్రంలోనూ లేదన్నారు. ప్రతి పి ఆర్ సి లోను సాధారణంగా జీతభత్యాల పెంపు ఉంటుందన్నారు. కానీ ఈ ప్రభుత్వం మాత్రం పెంచకపోగా తగ్గించిందని వివరించారు. 11వ పి ఆర్ సి పూర్తిగా లేకుండా చేశారని, కనీసం 12వ పి ఆర్ సి అయినా ఇస్తారని అనుకుంటే దాని అమలులో కూడా అయోమయ పరిస్థితి సృష్టించారని తెలిపారు.

ఇటీవల మంత్రుల బృందంతో జరిగిన చర్చలలో రాష్ట్ర ఎన్జీవో జేఏసీ తరఫున అందించిన వినతిపత్రంలో ఆర్థిక, ఆర్థికేతర అంశాలకు సంబంధించిన 49 సమస్యలను నివేదించామన్నారు. ఇందులో ఏ ఒక్క అంశంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం సరైన పరిష్కారం చూపలేదని చెప్పారు. ఈ నెల 27వ తేదీన జరగనున్న చలో విజయవాడ కార్యక్రమం గతంలో జరిగిన బి ఆర్ టి ఎస్ రోడ్డు ఉద్యమానికి మించి ఉంటుందన్నారు. రాష్ట్ర ఎన్జీవో సంఘం కార్యదర్శి కె.వి. శివారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం చూపుతోందన్నారు. ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోతే ఇంకెవరికి చెప్పాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు నిర్ణీత సమయంలో తమకు రావలసిన సొమ్ములు అందకపోవడంతో కుటుంబ ఖర్చులకోసం అధిక వడ్డీలకు రుణాలు తీసుకుంటున్నారన్నారు. ఇటువంటి అవస్థలు కల్పించిన ప్రభుత్వం ఉద్యోగులకు చెల్లించాల్సిన బకాయిలను విడుదల చేసేవరకు తమ ఉద్యమం కొనసాగుతుందన్నారు. ఎన్టీఆర్ జిల్లా జెఏసీ చైర్మన్ ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు జిల్లా, నగరం, పట్టణం, మండల స్థాయిలో కూడా నిరసన ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. జిల్లాలోని ఉద్యోగులందరూ ఈ నిరసన కార్యక్రమాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. న్యాయబద్ధమైన, చట్టపరంగా తమకు రావలసిన బకాయిల అంశంలో ఉద్యోగులు చేస్తున్న ఆందోళన కార్యక్రమాలను ప్రభుత్వం పట్టించుకోకపోతే సరైన సమయంలో సరైన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. రోజురోజుకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులలో అసహనం, అసంతృప్తి పెంచేలా వ్యవహరించడం ప్రభుత్వానికి మంచిది కాదన్నారు. 75 ఏళ్ల స్వతంత్ర భారత చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ ఉద్యోగులకు ఇటువంటి పరిస్థితి తలెత్తలేదని, ఇటువంటి దౌర్భాగ్య పరిస్థితి మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. ఇప్పటివరకు ఉద్యోగులు ఎంతో సహనంతో తమ నిరసనను తెలుపుతున్నారని, ఈ విషయం ప్రభుత్వం దృష్టిలో ఉంచుకొని తమ సమస్యలను వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు ముందుకు రావాలన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా జేఏసీ చైర్మన్ ఏ విద్యాసాగర్, కార్యదర్శి ఎండి ఇక్బాల్, రాష్ట్ర జెఏసి నాయకులు హరినాథ్ బాబు, యూటీఎఫ్ నాయకులు శ్రీనివాసరావు, ఏపీటీఎఫ్ నాయకు లు రవీంద్రబాబు, ఎస్ టి యు. నాయకులు కిషోర్, శ్రీనివాసరావు, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగుల సంఘ నాయకులు సాంబశివరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు సాయిరాం, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు జానీభాష, ఉపాధ్యాయ సంఘ నాయకులు రెడ్డమ్మ, విజయవాడ నగర శాఖ నాయకులు శ్రీరామ్, సంపత్ కుమార్, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు జి. నారాయణరావు, విష్ణువర్ధన్ రావు తదితరులతో సహా పి. రమేష్, సతీష్ కుమార్, బీవీ రమణ, రాజబాబు, నజీర్, సిహెచ్ ప్రసాద్, మధుసూదన్ తదితరులతోపాటు జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులతో పాటు మండల, తాలూకా స్థాయి నాయకులతో పాల్గొన్నారు.

---

**రాజధాని సినిమా అంటే**

## ప్రభుత్వానికి ఎందుకు భయం?



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైయస్ఆర్ సైకో ప్రభుత్వం రాజధాని ఫైల్ సినిమా అంటే ఎందుకు భయపడుతుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు అన్నారు. ఆయన టిడిపి కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ అమరావతి రాజధానికి 34 వేల మంది పైగా రైతులు 33 వేల ఎకరాలు రాష్ట్రంలోని 5 కోట్ల మంది ప్రజల కోసం త్యాగం చేస్తే వారికి ప్రభుత్వం ఒప్పందం ప్రకారం హక్కులను కాపాడాల్సింది పోయి సైకో ముఖ్యమంత్రి రైతుల బ్రతుకులపై సినిమా వస్తే సరిదిద్దుకోకపోగా అడ్డుకుని తప్పుచేస్తున్నారన్నారు. రాజధాని రైతులు ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం చేస్తుంటే వారిపై దాడులు, భౌతిక దాడులు, అక్రమ కేసులు, మహిళామ తల్లులపైన చేతులు వేయడం వారిని మానసికంగా హింసించడం వంటి ప్రయత్నాలను ప్రభుత్వం చేసిందన్నారు. అటువంటి ప్రయత్నాలను లెక్కచేయకుండా రైతులంతా విరోచితంగా 1500 రోజులుపైన పలు కార్యక్రమాలతో పోరాటాన్ని అన్యాయాన్ని స్వచ్ఛందంగా నిర్వహిస్తున్నారని, సామాజిక బాధ్యతతో రాజధానిపైన సినిమా తీస్తే అడ్డుకోవడం దురదృష్టకరం అన్నారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో కోర్టుకు వేళ్ళారని, అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మద్దతు పలికిన జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టగానే ప్రాంతాల వారీగా విడగొట్టి రాజకీయ లబ్ధి పొందాలని సైకో జగన్‌మోహన్‌రెడ్డి చూస్తున్నారన్నారు. రైతుల బ్రతుకుల చిత్రంపై సినిమా తీస్తే అడ్డుకోవడం ప్రభుత్వం దిగజారుడు తనానికి నిదర్శనం అని రాజధాని ఫైల్ సినిమాతో ప్రభుత్వం ఎందుకు భయపడుతుందో చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబుపైన అసత్యాలతో కూడిన దర్శకుడు రామ్‌గోపాల్ వర్మతో సినిమా చిత్రీకరిస్తే వారి కుటుంబం ఎంత బాధపడింతో తెలుసా... అని ప్రశ్నించారు. రాజధాని సినిమాలో రైతుల వాస్తవీకతను చిత్రీకరిస్తే వైసిపి తట్టుకోలేకపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాచవరపు ఆదినారాయణ, కర్రా సుధాకర్, మండలి రాంమోహన్‌రావు, ఘంటశాల రాజమోహన్ రావు, దాసినేని శ్రీనివాసరావు, తండు గంగాధర్, రేపల్లె మాధవరావు, యలవర్తి చిన్న, కొల్లూరి ఇమ్మానియేలు పాల్గొన్నారు

---

## నూతన రథం మరమ్మత్తు పనులను ఎమ్మెల్సీ అరుణ్ పరిశీలన





**నందిగామ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** పట్టణంలో శివాలయం దేవస్థానం నూతన రథం మరమత్తు పనులను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పరిశీలించారు. నందిగామలో ఈ నెల 23 (శుక్రవారం) శ్రీ శుక శ్యామలాంబ సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి రథోత్సవం కార్యక్రమం నిర్వహించను న్నారు. శ్రీ స్వామివారి కల్యాణోత్సవం.. రథోత్సవం ఏర్పాట్లపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పశ్చిమ కృష్ణా లోనే అత్యంత వైభవంగా నిర్వహించే శ్రీ స్వామి వారి కళ్యాణం, రథోత్సవంలో ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా.. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. నూతన రథం మరమ్మత్తులు త్వరితగతిన పూర్తి చేయాలని.. ఆలయ ఆచార, సాంప్రదాయాలు రథ వాస్తు ప్రకారంధ్యాత్మిక శోభ ఉట్టిపడేలా రథాన్నీ తీర్చిద్దాలని రథ శిల్పి.. ఆలయ ఈవోలకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

---

## జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత నిర్వహించిన క్యాంపుల్లో సరాసరి ఓపి వైద్య సేవలు అందించడంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉన్నట్లు జిల్లా కలెక్టర్ పి.రాజబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్ రెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రీ సర్వే, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ, ఉపాధి హామీ తదితర అంశాలపై సమీక్షించారు. కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ సిఎస్ విసిలో పాల్గొన్నారు. జిల్లాలో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాల ప్రగతికి సంబంధించి జిల్లాలో ఇప్పటిదాకా 171 క్యాంపులు నిర్వహించగా 85,692 మందికి ఓపీలో వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఒక్కో క్యాంపులో సరాసరి ఓపి 501 మందితో జిల్లా మొదటి స్థానంలో నిలిచిందన్నారు. కంటి వెలుగు కింద 855 మందికి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జగనన్న ఆరోగ్య సురక్ష మొదటి విడత లో మూడువేల 28 మందికి ఆరోగ్యశ్రీ కింద వైద్యం అందించగా, 2 వేల మందికి కేట్రాక్ట్ సర్జరీలు, 25 వేల మందికి కళ్ళజోళ్ళు అందించినట్లు తెలిపారు. డాక్టర్ వైయస్సార్ ఆరోగ్యశ్రీ క్రింద ఉచిత వైద్యం ప్రభుత్వం 25 లక్షల వరకు పెంపు చేసిందన్నారు. ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పూర్తి చేయాలన్నారు. అందరూ ఆరోగ్యశ్రీ యాప్ డౌన్లోడ్ చేసుకునే విధంగా చూడాలన్నారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద జిల్లాలో జగనన్న కాలనీలలో లబ్ధిదారులకు 1,15,468 ఇళ్ల పట్టాలు రిజిస్ట్రేషన్ కోసం సిద్ధం చేయగా, ఇప్పటిదాకా 77,780 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఏడాది 68 లక్షల పని దినాలు కల్పించే లక్ష్యంతో ఇప్పటివరకు 66.90 లక్షల పని దినాలు కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మూడవ దశ రీ సర్వే ప్రగతికి సంబంధించి 130 గ్రామాల్లో ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ చంద్రశేఖర రావు, ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతాబాయి, డ్వామా పిడి జివి. సూర్యనారాయణ, ఎస్ ఈ ఆర్డబ్ల్యూఎస్ తదితరులు పాల్గొన్నారు

# విఐటి - ఏపి విశ్వవిద్యాలయంలో కంపేరిటివ్ లా పై అంతర్జాతీయ సదస్సు




తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి – ఏపి విశ్వవిద్యాలయంలో విఐటి – ఏపి స్కూల్ ఆఫ్ లా (VSL), బర్మింగ్‌హామ్ యూనివర్సిటీ, రామయ్య స్కూల్ ఆఫ్ లా సంయుక్త ఆధ్వర్యంలో ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ కంపారిటివ్ లా: ఎక్స్‌ప్లోరింగ్ కన్వర్జెన్స్, డైవర్జెన్స్ మరియు లిమినల్ స్పేసెస్ అనే మూడురోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. ఈ సదస్సు ఫిబ్రవరి 15 న ప్రారంభమయ్యి ఫిబ్రవరి 17న ముగుస్తుంది. ఈ సదస్సులో అంతర్జాతీయ వాణిజ్య వివాదాల పరిష్కారంలో సాంకేతికత మరియు ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ వినియోగం: అవకాశాలు మరియు సవాళ్లు," మరియు "భారతదేశంలో తులనాత్మక ప్రజా చట్టం మరియు అభ్యాసాలు" వంటి అంశాలపై చర్చిస్తారు. మొదటిరోజు ముఖ్య అతిధిగా జస్టిస్ రవీంద్ర భట్ (సుప్రీంకోర్టు న్యాయమూర్తి (రిటైర్డ్)) హాజరై సదస్సును ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ తులనాత్మక చట్టం (కంపేరిటివ్ లా) యొక్క ప్రాముఖ్యతను మరియు న్యాయ వ్యవస్థలో దాని ప్రాముఖ్యతను తెలియచేసారు. అంతర్జాతీ యవాదం, ఆర్ధిక ప్రపంచీకరణ మరియు ప్రజాస్వా మ్యీకరణ యొక్క ప్రస్తుత యుగంలో దాని కీలక పాత్రను తెలియచేస్తూ, వివిధ దేశాల న్యాయ వ్యవ స్థల మధ్య వ్యత్యాసాలు మరియు సారూ ప్యతలను అధ్యయనం చేసే తులనాత్మక చట్టాన్ని ఆయన వివరించారు. విఐటి – ఏపి విశ్వవిద్యాలయ వైస్–ఛాన్సలర్ డా కోటా రెడ్డి మాట్లాడుతూ విశ్వ విద్యా లయం సాధిస్తున్న అనేక విజయాలయను తెలియ చేసారు. అంతే కాకుండా విద్యార్థులను న్యాయ రంగంలో రాణించేలా కృషి చేయాలని తెలియ చేసారు. విఐటి – ఏపి విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డా జగదీష్ చంద్ర ముదిగంటి మాట్లా డుతూ విఐటి – ఏపి విశ్వవిద్యాలయం అందిస్తున్న ప్రఖ్యాత ఇంజనీరింగ్ ప్రోగ్రామ్‌లతో పాటు నాన్–ఇంజనీరింగ్ కోర్సుల వివరాలను తెలియచేసారు. క్యాంపస్‌లో విద్యార్థులకు అందిస్తున్న అత్యున్నతమైన మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలను వినియోగించుకొని ప్రతి విద్యార్థి అభివృద్ధి చెందాలని తెలియచేసారు. విఐటి – ఏపి విశ్వవిద్యాలయ స్కూల్ ఆఫ్ లా (VSL) డీన్ డా౹౹ బెనర్జీ చక్కా మాట్లాడుతూ, ఈ సదస్సు మేధోపరమైన సంభాషణను పెంపొందించడం, విద్యాపరమైన మార్పిడిని ప్రోత్సహించడం మరియు పరిశోధన మరియు తులనాత్మక న్యాయ పరిజ్ఞానాన్ని పెంపొందించడానికిదోహదపడుతుందని అన్నారు. ఈ సదస్సులో పాల్గొనేవారు రాజ్యాంగ చట్టం, పరిపాలనా చట్టం, పౌర చట్టం, వాణిజ్య చట్టం మరియు క్రిమినల్ చట్టంతో సహా తులనాత్మక చట్టంలోని వివిధ శాఖలను గురించి క్షుణంగా తెలుసుకుంటారని తెలియచేసారు .ఉమామహేష్ సత్యనారాయణ (ప్రిన్సిపాల్, రామయ్య కాలేజ్ ఆఫ్ లా బెంగళూరు) ప్రొఫెసర్ గాంధీ (విఐటి–చెన్నై), ప్రొఫెసర్ మరియు డైరెక్టర్ డాక్టర్ అలెగ్జాండ్రా కావోస్కీ (బర్మింగ్‌హామ్విశ్వవిద్యాలయంలోని గ్లోబల్ ఎంగేజ్‌మెంట్స్) కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సదస్సులో భారతదేశం మరియు విదేశాలలోని ప్రసిద్ధ న్యాయ పాఠశాలల లోని న్యాయ విద్యార్థులు నుండి 120 కంటే ఎక్కువ పరిశోధనా పత్రాలు శ్వీకరించబడ్డాయి అందులో మూడు రోజుల చర్చలలో 80 పరిశోధనా పత్రాలను ఎంపికచేశారు. ఈ సదస్సులో విద్యార్థులు, రీసెర్చ్ స్కాలర్లు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆచార్య ఎన్జీరంగాకు భారతరత్న అవార్డునందించాలి




పొన్నూరు మేజర్ న్యూస్ : రైతుబంధు అహర్నిశలు రైతుల కోసం పనిచేసిన ఆచార్య ఎన్జీరంగా కు భారతరత్న ఇవ్వాలనిమాజీ యూనియన్ హోమ్ మినిస్టర్ మహావీర్ త్యాగి మనవడు సుప్రీంకోర్టు అడ్వకేట్ అనిల్ నోరియా డిమాండ్ చేశారు. ఆచార్య ఎన్జీ రంగా ట్రస్ట్ మరియు ప్రాణధార ట్రస్టుల సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక నిడుబ్రోలు గోబుమి నందు శుక్రవారం రైతు సదస్సు జరిగింది. ఆచార్య ఎన్జీరంగా మనవడు రామినేని కిషోర్ అధ్యక్షతన జరిగిన రైతు సదస్సులో సుప్రీంకోర్టు అధ్యక్షులు అనిల్ నోరియా మాట్లాడుతూ తమ తాత అయిన మాజీ హోమ్ మినిస్టర్ మహావీర్ త్యాగి మరియు ఆచార్య ఎన్జీ రంగా మంచి స్నేహితులని, పార్లమెంటు సభ్యులుగా భావసారుభ్యత కలిగిన వ్యక్తులని ఆయన గుర్తు చేసుకున్నారు. ఆచార్య రంగా ట్రస్ట్ నిర్వహిస్తున్న రైతు అభివృద్ధి కార్యక్రమాలను ,జమ్ములపాలెం గ్రామంలో ప్రాణధార ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సెంట్రల్ వర్క్ షాప్ వ్యవసాయమునకు వాడు యంత్రాలను తెలుసుకొని ఇక్కడికి వచ్చి రైతులతో మాట్లాడటం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆఫ్రికా ఖండంలోని కెన్నియ, గానా దేశాలకు స్వాతంత్రం రావటంలో ఆచార్య ఎన్జీ రంగా పరోక్ష పాత్ర ఉన్నట్లు ఆయన గుర్తు చేశారు. మహాత్మా గాంధీ మొదటి సహాయ నిరాకరణ ఉద్యమం చేయు ప్రదేశాలలో గుజరాత్ లోని రెండు ప్రాంతాలు గుంటూరు జిల్లాలోని 100 గ్రామాల ప్రజలు పాలుపంచుకున్నట్లు బ్రిటిష్ వైస్రాయ్ 1921లో లేఖ పూర్వకంగా రాయటానికి బట్టి చూస్తే ఆచార్య ఎన్జీరంగా నాయకత్వంలో రాజకీయ చైతన్యం ఎంత ఉందో ఆయన గుర్తు చేశారు. సందర్భంగా రైతులు తమ సమస్యలను తెలుపగా వాటి పరిష్కారానికి ఆయన సూచనలు సమాధానాలు తెలియ చేశారు. ఈ కార్యక్రమానికి ముందు ఆచార్య ఎన్ జి రంగా స్మృతి వనము మరియు బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్జీరంగా విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో స్వాతంత్ర సమరయోధులు జొన్నలగడ్డ రామారావు, రామినేని కిషోర్, పుండరీకాక్షుడు, పి భావన్నారాయణ, రోటరీ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు బండారుపల్లి శ్రీనివాసరావు రామారావు రోటరీ క్లబ్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్ ,తోట భాను, గోగినేని రాధాకృష్ణ , డాక్టర్ రవి రాకేష్ దేవ్ నన్ను బాలకృష్ణ ,మహమ్మద్ జిలాని, అమరేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# తుళ్లూరులో సిఐటియు ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల నిరసన ర్యాలీ



తుళ్లూరు మేజర్ న్యూస్ : బిజెపి తీసుకొచ్చిన నల్ల చట్టాలను ఉపసంహరించుకునే దాకా రైతు, కార్మిక పోరాటాలను ఉధృతం చేస్తామని సిఐటియు నాయకులు ఎం రవి, రాజు అన్నారు శుక్రవారం మండల కేంద్రం తుళ్లూరులో ఆటో డ్రైవర్ల సమస్యలపై నిరసన ర్యాలీ చేపట్టారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందని, విశాఖ ఉక్కును ప్రైవేటు వ్యక్తులకు అమ్మివేసేందుకు శరవేగంగా పావులు కదుపుతుందని అన్నారుకేంద్రంలోని బిజెపిప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలు అమలు జరపమని కోరుతూ ఢిల్లీకి వస్తున్న రైతాంగం పై బిజెపి ప్రభుత్వం తీవ్రమైన దమనకాండ కు పాల్పడుతుందని, ఈ ధమన కాండను ప్రజలందరూ ముక్తకంఠంతో ఖండించాలని వారు కోరారుకేంద్ర ప్రభుత్వం మరో ప్రక్క కార్మికులను బానిసలుగా మార్చే విధంగా లేబర్ కోడలు తెచ్చిందని ఈ కోడ్ లను తక్షణం ఉపసంహరించుకోవాలని వారు డిమాండ్ చేశారుకేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మోటార్ వాహనాల నూతన చట్టం సెక్షన్ 106(1)%౭% 2, రాష్ట్ర ప్రభుత్వం సవరణ చేసిన 304 ఏ సెక్షన్లు ట్రాన్స్పోర్ట్ కార్మికులకు మరణ శాసనం లాంటివని వాటిని తక్షణం రద్దు చేయాలని రవి, భాగ్యరాజు డిమాండ్ చేశారుప్రపంచంలో రోడ్డు నిర్మాణ నిబంధనలకు విరుద్ధంగా భారతదేశంలో రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని, జాతీయ రహదారులు గ్రామ, పట్టణ, జనవాసాల మధ్యలో నుంచి నిర్మాణం చేయడానికి వీలు లేదని, కానీ మన దేశంలో అందుకు భిన్నంగా జరుగుతున్నాయని వారు అన్నారుమనదేశంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 90శాతం మానవేతర కారణాలతో జరుగు తున్నాయని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చేసిన అధ్యయనంలో వెళ్ళడైందని వారు అన్నారు. రహదారుల నిర్మాణ లోపాల వల్ల జరుగుతున్న ప్రమాదాలను డ్రైవర్ల పైకి నెట్టి డ్రైవర్లకు కఠిన శిక్షలు అమలు చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెప్పటం దుర్మార్గమని అన్నారుప్రజా వినాశకరవిధానాల అవలంబిస్తున్న బిజెపిని ఇంటిదారి పట్టిస్తేనే దేశ ప్రజలకు ఉపశమనం కలుగుతుం దని వారు అన్నారు ఈ కార్యక్రమంలో తుళ్లూరు ఆటో స్టాండ్ సిఐటియు యూనియన్ నాయకులు జెట్టి నరేంద్ర, యోహాను, మురారి హైకోర్టు ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు జెట్టి నరేష్, సరిగ ల నాగరాజు అసెంబ్లీ ఆటో స్టాండ్ యూనియన్ నాయకులు ఏసోబు, శ్రీను సిఐటియు నాయకులు పేరం బాబురావు, కుంభ ఆంజనే యులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా బంద్




పొన్నూరు మేజర్ న్యూస్ : కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగాదేశవ్యాప్తంగా జరుగుతున్న గ్రామీణ బంద్ మరియు కార్మికుల సమ్మె లో భాగముగా పొన్నూరులో ఏ ఐ టి యు సి అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో అంబేత్కర్ సెంటర్ నందు సమ్మెకు సంఘీభావంగా ధర్నా నిర్వహించారు. ధర్నా కు పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు గుమ్మడి. రోశయ్య అధ్యక్షత వహించగా ఏఐటి యుసి పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరే టి రామారావు మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అనుసరి స్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రతిఒక్కరూ పోరాడాలని, కార్మికులకు అనుకూలముగా ఉన్న 40కార్మిక చట్టాలను యజమానులకు అనుకూలముగా మార్చటం దుర్మార్గమని, నరేంద్ర మోడీ కార్మిక, కర్షక వ్యతిరేకి అని వారు దుయ్య బట్టారు. గతసంవత్సరం రైతులు కేంద్రం తీసుకు వచ్చిన రైతు వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా సంవ త్సర కాలం పోరాడి,750మంది రైతులు ప్రాణాల ను కోల్పోతే తాత్కాలికముగా వెనక్కు తీసుకొని దేశప్రజలు క్షమాపణ చెప్పిన మోడీ ఆనాడు రైతులతో కుదుర్చుకున్న ఒప్పందాన్ని అమలు చేయ టం లేదని, వాటికోసం రోడ్డెక్కిన రైతన్న లను ఢిల్లీలో అవమానపరుస్తూ, ఢిల్లీ నగరంలోకిప్రవేశం చకుండా,అడ్డంకులను పెట్టటం సిగ్గుమాలినపని అని 30004000 6000 అవుతుందన్నారు. 2014సంవత్సరములో అధికారంలోకి. వచ్చేముం దు ప్రజలకిచ్చిన హామీలను ఒక్కటి కూడా నెర వేర్చలేదని, దేశప్రజలును మోసముచేసారని అన్నారు. దేశములోని మహిళలకు పోగతగలని వంటగ్యాస్ సిలిండర్ల ను ఇ స్తున్నట్లు ఫ్లెక్సీ ల పై ఫోటో లలో ఉన్న మోడీ 415రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను 1200/రూపాయలుపెంచిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఎందరో త్యాగాలతో సాధించిన ప్రభుత్వ రంగ సంస్థలు ప్రైవేట్ వారికి దారాదత్తం చేస్తున్నారని అన్నారు. 32మంది బలిదానముతో ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారం ను ప్రైవేటువారికి ఇస్తామని చెప్పటం సిగ్గుమాలిన పని అనారు. ప్రజావ్యతిరేక, రైతువ్యతి రేఖ, కార్మిక వ్యతిరేక ప్రభుత్వాన్ని ప్రజలు గద్దె దింపాలన్నారు. కార్యక్రమములో పెయింటింగ్ యూనియన్ గౌర అధ్యక్షులు దేవరకొండ.కోటేశ్వరరావు, ట్ర జరర్ శివాజీ,సెంట్రీ న్ గ్ యూనియన్ నాయకులు శేషు, రాడ్ బెండింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కాంతారావు,శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల మార్పులు, చేర్పులు, తొలగింపులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ఓటర్ల తుది జాబితా అనం తరం అందిన మార్పు, చేర్పు, తొలగింపుల దరఖాస్తులను బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓ)లు ప్రత్యేక శ్రద్ధతో వెరిఫికేషన్ చేయాలని, బిఎల్ఓల నుండి అందిన ఫారాలను వేగంగా ప్రాసెస్ చేయడానికి వార్డ్ ఎడ్యుకేషన్ కార్యద ర్శులను కేటాయించాలని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి ఎన్నికల విభాగ అధికారులకు తెలిపారు. శుక్రవారం కమిషనర్ క్యాంప్ కార్యాలయంలో ఓటర్ల తుది జాబితా అనంతరం అందిన వివిధ ఫారాలు, వాటి పరిష్కారాల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటరు తుది జాబితా అనంతరం అందిన నూతన ఓటు నమోదు, మార్పుల దరఖాస్తులను వేగంగా ప్రాసెస్ చేయడానికి తూర్పు, పశ్చిమ నియోజక వర్గాలకు 10 మంది ఎడ్యుకేషన్ అండ్ డేటా ప్రోసెసింగ్ కార్యదర్శులకు విధులు కేటాయించాలని ఏఈఆర్ఓలు, ఎన్నికల విభాగ సూపరిండెంట్ లను ఆదేశించారు. దరఖాస్తులను బిఎల్ఓలు నిశితం గా పరిశీలించాలని, ఓట్ల తొలగింపు దరఖాస్తులు వస్తే జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తప్పనిసరి అని అన్నారు. బిఎల్ఓలకు కేటాయించిన ఓటర్ల వివరా లు తుది జాబితాలో సక్రమంగా వచ్చే వరకు తమదే భాధ్యత తీసుకునేలా సూపర్వైజరి అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. బిఎల్ఓలు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలను పరిశీలించి, కేంద్రంలో మౌలిక వసతులపై సూపర్వైజరి అధికారి, ఏఈఆర్ఓలకు నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఒక్కో నియోజకవర్గానికి 22 మంది సెక్టోరల్ అధికారులు, 22 మంది రూట్ అధికారులను నియమిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఏఈఆర్ఓలు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, కె.వెంకట లక్ష్మీ, ప్రదీప్ కుమార్, ఎన్.శ్రీనివాసరావు, మేనేజర్ శివన్నారాయణ, ఎన్నికల విభాగ సూపరిండెంట్ పద్మ, డిప్యూటీ తహసిల్దార్లు బి.భాస్కర్, మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## దుగ్గిరాలలో ప్రశాంతంగా బంద్



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : పారిశ్రామిక సంయుక్త కిసాన్ మోర్చా కార్మిక సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో దుగ్గిరాలలో శుక్రవారం బంద్ జరిగింది .స్థానిక గ్యాస్ కంపెనీ నుంచి జెండా చెట్టు శివాలయం సెంటర్ పోలీస్ స్టేషన్ మీదుగా మండల పరిషత్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ జరిపారు .గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రైవేటు బ్యాంకు. లు పాఠశాలలు దుకాణా.లు మూతపడ్డాయి ఈ సందర్భంగా పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు పూర్తయిన నేటికీ రైతాంగ కార్మిక ప్రజల సమస్యలను పరిష్కరించలేదన్నారు. భారత వెలిగిపోతుందంటూ మేకిన్ ఇండియా వంటి మోసపూరత నినాదాలు ఇచ్చిన ఏమి జరగలేదన్నారు .బిజెపి అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన నేడు ఉద్యోగ కల్పన పడిపోయి నిరుద్యోగం గరిష్ట స్థాయికి చేరిందన్నారు .ఈ కార్యక్రమంలో జెట్టి .బాలరాజు నాగమల్లేశ్వరరావు తిరుపతయ్య ,జాలాది జాన్ బాబు, స్టాలిన్ ,శ్రీనివాసరావు బ్రహ్మేశ్వరరావు ,యోగేశ్వరరావు ,అమ్మిరెడ్డి, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహణ



గుంటూరు జిల్లా, నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మార్చి 9 2024 న జరగబోయే జాతీయ లోక్ అదాలత్లో రాజీపడదగ్గ క్రిమినల్ కేసులకు, ఇతర సివిల్ కేసులను ఎం వి ఓ పి కేసులను, కేసులను రాజీ పడటానికి కక్షిదారులకు జాతీయ న్యాయ సేవాధికా సంస్థ కలిగించిన గొప్ప అవకాశాన్ని వినియోగించుకోవాలని న్యాయ అధికారులు కోరారు. అలాగే ప్రీ సిట్టిన్గ్స్ ద్వారా కోర్టులో పెండింగ్ ఉన్న కేసులను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహిస్తున్న మీడియేషన్ సెంటర్ లో , చైర్మన్ పేర్మినెంట్ లోకదాలత్ ఫర్ పబ్లిక్ యుటిలిటీ సర్వీసెస్ గుంటూరు ఎదుట రాజీ చేసుకొని మార్చ్ 9 న జరగబోవు లోకదాలత్ లో పరిష్కరించుకోవాలని కక్షిదారులకు వై.వి. యస్ . బి. జి . పార్ధసారధి సూచించారు. వివాహ సంబంధిత కేసులలో భార్యా భర్త లిద్దరు ప్రీ సిట్టింగ్స్ ద్వారా మాట్లాడుకొని వారి మధ్య గల సమస్యలను పరిష్కరించుకొని కుటుంబంతో కలిసి ఉండాలని ఆకాంక్షించారు . ఈ న్యాయ విజ్ఞాన సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి . టి . లీలావతి ,పలువురు న్యాయవాదులు ,కక్షిదారులు ,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు. క్యాలెండరు యక్టివిటీస్ లో భాగంగా శుక్రవారం గుంటూరు కొత్తపేట మహిళా మండలి వృధాశ్రమంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, గుంటూరు కార్యదర్శి టి . లీలావతి. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అమరావతి ఆదేశాలమేరకు క్యాలెండరు యక్టివిటీస్ లో భాగంగా శుక్రవారం గుంటూరు లో గల కొత్తపేట మహిళా మండలి వృధాశ్రమం ను సందర్శించి అక్కడ ఉన్న వృద్దులకు అందుతున్న సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. వారికీ మనోవర్తి చట్టం గురించి, సీనియర్ సిటిజెన్ చట్టం గురించి జిల్లా న్యాయ సేవాధికార చట్టం గురించి తెలియచేసారు. అలాగే వారికి న్యాయ సహాయం కోరినట్లయితే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ద్వారా లీగల్ ఎయిడ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియచేసారు.ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వెంకట్ ,పలువురు మహిళలు పాల్గొన్నారు.

## జగనన్న పేదల పక్షం - పెత్తందారుల వైపే ప్రతిపక్షం - లేళ్ళ అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రి వైయస్ జగన్ నేతృత్వంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పేదల పక్షాన బరిలో దిగుతున్నట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. మరోవైపు మిగిలిన అన్ని పార్టీలు మూకుమ్మడిగా పెత్తందారుల పక్షాన ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు చెప్పారు. ఎందరు ఏకమైనా సరే మీకు మా పాలనలో మంచి జరిగిందని భావిస్తేనే ఓటేయండని అత్యంత సాహసోపేతంగా ప్రజలకు పిలుపిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్ అని ఆయన కొనియాడారు. నల్లపాడు నుంచి అంకిరెడ్డిపాలెం, లింగాయపాలెం మీదుగా పుల్లడిగుంట వరకు 2.45 కోట్ల వ్యయంతో నిర్మించ తలపెట్టిన బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం జీడీసీసీ బ్యాంకు ఛైర్మన్ రాతంశెట్టి సీతారామాంజనేయులు (లాలుపురం రాము), గుంటూరు రూరల్ మండల ఎంపీపీ ఇంటూరి పద్మావతి అంజిరెడ్డి, నల్లపాడు కార్పొరేటర్ చల్లా రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ థామస్ నాయుడుతో కలిసి ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో ఏ కారక్రమం తీసుకున్నా కూడా తద్వారా సమాజంలో స్పష్టమైన మార్పు తేవాలన్న సంకల్పంతోనే సీఎం జగన్ ముందుకు సాగుతున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్యం అనంతరం ఎన్నో పార్టీలు, ఎందరో ముఖ్యమంత్రులు రాష్ట్రాన్ని పరిపాలించారు కానీ... దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్రెడ్డి, ప్రస్తుత ముఖ్యమంత్రి వైయస్ జగన్లా సుపరిపాలన అందించిన దాఖలాలు లేవని ఆయన స్పష్టం చేశారు. పేదరిక నిర్మూలనకు వైయస్సార్ ఒకడుగు ముందుకు వేస్తే... దానికి కొనసాగింపుగా వైయస్ జగన్ విప్లవాత్మకమైన సంస్కరణలతో నాలుగడుగులతో నవసమాజ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన చెప్పారు. విద్యతోనే పేదరికాన్ని సమూలంగా తుడిచిపెట్టవచ్చున్న వాస్తవాన్ని గుర్తించి ఆ దిశగా ఇంగ్లీషు మీడియంలో ఉత్తమ ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్యను అన్ని వర్గాల వారికి ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కులాలు, మతాలు, రాజకీయాలు చూడకుండా అన్ని వర్గాలకు విస్తృత ప్రయోజనం చేకూర్చిన ముఖ్యమంత్రిగా ప్రజల హృదయాలలో వైయస్ జగన్ చెరగని ముద్ర వేసుకున్నారని లేళ్ళ అప్పిరెడ్డి వ్యాఖ్యానించారు. ఈ క్రమంలో కేవలం అట్టడుగు వర్గాల కోసమే కాక అగ్రవర్ణాలలోని పేదల అభ్యున్నతి కోసం కూడా సీఎం చిత్తశుద్ధితో కృషి చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంలోనే దేశంలోని అభివృద్ధి చెందిన రాష్ట్రాల జాబితాలో ఏపీ ప్రథమ స్థానంలో నిలిచినట్లు చెప్పారు. దీనికి ప్రత్యక్ష నిదర్శనంగా గుంటూరులో ఇప్పటికే వందల కోట్ల రూపాయల వ్యయంతో అనేక ప్రగతి పనులు పూర్తయినట్లు వెల్లడించారు. గతంలో ప్రజలకు ప్రత్యక్ష నరకాన్ని చవిచూపించిన గుంటూరు రోడ్లన్నీ ఇప్పుడు సర్వాంగ సుందరంగా ముస్తాబవుతున్నట్లు ఆయన చెప్పారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చి జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాతే ఇది సాధ్యమైందన్న వాస్తవాన్ని ప్రజలంతా గుర్తించాలని కోరారు. ఇదే విధమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగడం కోసం అన్ని వర్గాల ప్రజలు ఏకతా టిపైకి వచ్చి సంపూర్ణ మద్ధతుతో రానున్న ఎన్నికల్లో కూడా వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని పట్టం కట్టాలని లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ప్రత్తిపా డు నియోజకవర్గ పార్టీ ఇన్ఛార్జ్ బలసాని కిరణ్కుమార్ మాట్లాడు తూ, అభివృద్ధి, సంక్షేమ ప్రయోజ నాలు ఎటువంటి వివక్ష లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ అందజేసిన ఘనత సీఎం వైఎస్ జగన్కే దక్కుతుందన్నారు. దళిత, బడుగు, బల హీన వర్గాల అభివృద్ధికి జగన్మో హన్ రెడ్డి ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేసిన విషయం అందరికీ తెలిసిందేనని అన్నారు. ఈ నేపథ్యంలోనే పేదల పట్ల సిఎం జగన్కు ఉన్న టు వంటి మమకారం, వారిని పైకి తీసుకురావాలన్న ఆకాంక్షతో అంబేద్కర్ ఆశయా లు, సిద్ధాం తాలకు అనుగుణంగా నవరత్నాలు వంటి సంక్షేమ పథకాల కార్యక్రమాలు రూపొం దించి రాష్ట్రంలో సుపరిపాలన అందిస్తున్నారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు మార్కెట్ యార్డు మాజీ ఛైర్మన్ మెట్టు వెంకటప్పారెడ్డి, చల్లావారిపాలెం సర్పంచ్ ఆరుదల సాంబశివరావు, నల్లపాడు పార్టీ ప్రెసిడెంట్ యోగేశ్వరరెడ్డి, అంకిరెడ్డిపాలెం డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు లేళ్ళ పెద్ద అప్పిరెడ్డి, కార్యదర్శి కుర్రి సాంబిరెడ్డి, వజ్రాల శ్రీనివాసరెడ్డి, కృష్ణారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, నూనె ఉమామహేశ్వరరెడ్డి, ఆర్ అండ్ బి కార్పొరేషన్ డైరెక్టర్ పిల్లి మేరీ, నడవా వీరయ్య, వీరాంజనేయులు, ఉగ్గం వెంకటేశ్వరరావు తదిత రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజా భాగస్వామ్యం అవసరం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలోని 18వ డివిజన్ ఆర్ అగ్రహారం శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం మెయిన్ రోడ్డు నుండి రాయబద్రి మేడ గాంధీ బొమ్మ సెంటర్ వరకు నగర పాలక సంస్థ 85 లక్షల యన్ కాప్ నిధులతో నిర్మిస్తున్న సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు మరియు త్రాగునీటి పైపులైన్ పనులను అధికారులు స్థానిక ప్రజలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ గారు మాట్లాడుతూ, ఆర్.అగ్రహారం నందు ఎంతో కాలం క్రితం రోడ్లు డ్రైన్లు వేశారని, ఇప్పుడు అవి శిదిలావస్తకి వచ్చాయని, కావున సదరు ప్రాంతంలో స్థానిక ప్రజావసారాల దృష్ట్యా ప్రజాప్రతిని ధుల ఆకాంక్ష మేరకు నూతనంగా రోడ్లు డ్రైన్లు నిర్మించుటకు అనుమతులివ్వడం జరిగిందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణలో స్థానిక ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ఆర్ అగ్రహారం నందు యన్.కేప్ నిధులు 85 లక్షల రూపాయలతో సి.సి రోడ్లు, సి.సి డ్రైన్లు మరియు త్రాగునీటి పైపులైను ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకున్నామని, నిర్దేశిత గడువులోపు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించ కపోతే నిధులు వెనక్కు వెళ్లే అవకాశం ఉందన్నారు. రోడ్డు మరియు డ్రైన్ నిర్మాణంలో ఆక్రమణలు ఉన్నట్లు అధికారులు గుర్తించారని, సదరు ఆక్రమ ణలను స్థానిక ప్రజలే స్వచ్ఛందంగా తొలగించు కొని, నగర పాలక సంస్థ నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాలని తెలియచేశారు. సదరు ప్రాంతంలో నగర పాలక సంస్థ నిబంధనల ప్రకారం అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తుం దన్నారు. అభివృద్ధి పనుల నిర్వహణలో ఉన్న ఆక్ర మణల తొలగింపులో స్థానిక ప్రజలకు ఎక్కువగా నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకుంటామన్నారు. నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కుల మత పార్టీలకతీతంగా కట్టుబడి ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ,స్థానిక పెద్దలు అశోక్ జైన్,మహావీర్ జైన్,కూనిశెట్టి మదన్,చెక్క వేణు,దర్శి హనుమంతరావు,నగర పాలక సంస్థ ఎ.సి.పి అజయ్, డి.ఈ.ఈ లు,ఎ.ఈ లు,పట్టణ ప్రణాళిక అధికారులు, సచివాలయ కార్యదర్శులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన గాయత్రి మాత బ్రహ్మోత్సవాలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్,: గుంటూరు నగర శివారు చౌడవరం దాసరి పాలెం లోని గాయత్రి మాత ఆలయంలో 72వ వార్షిక బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఈనెల 14 నుంచి మూడు రోజులపాటు విశేష కార్యక్రమాలను జరిపారు. చివరి రోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు అలంకారాన్ని ఏర్పాటు చేశారు. శ్రీ ఉషా ఛాయా సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి శాంతి కళ్యాణ మహోత్సవాన్ని కనుల పండుగగా జరిపారు. స్వామివార్లను రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్య రామిరెడ్డి, వైసిపి నాయకులు బలసాని కిరణ్ కుమార్, రావెల కిషోర్ బాబు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కోలాట కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. భక్తులకు భారీ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని కొనసాగించారు. సాయంత్రం ఛాయా ఉష సమేత శ్రీ సూర్యనారాయణ స్వామి గ్రామోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు కొమ్మూరి ప్రదీప్ కుమార్ శర్మ ఆధ్వర్యంలో పూజలు జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

# పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ఆధ్వర్యంలోఅన్నదాన కార్యక్రమం





పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వ్యవస్థాపన అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ నేతృత్వంలో శ్రీకృష్ణ దేవరాయల జయంతి సందర్భంగా సంస్థ సభ్యులు యేనేపల్లి శ్రీనివాస్ (వాసు) సహకారంతో అన్నదానం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్ర మంలో వ్యవస్థాపక అధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ ఇళ్లల్లో జరిగే పుట్టిన రోజు పెళ్లిరోజు ,ఇతర శుభకార్యాలలో ధనం వృధా చేయకుండా ఈ విధంగా అన్నదానాలు నిర్వహిస్తే ఎందరో నిరుపేదల ఆకలి తీర్చిన వారు అవుతారని సూచించారు. వాసు మాట్లాడుతూ ఇలాంటి మహనీయులను తలుచుకుంటూ అన్న దానం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుడివాడ పవన్ సభ్యులు గార్లపాటి నరసింహమూర్తి, పల్లపోతు గణేష్, గార్లపాటి లోహిత్ తదితరులు పాల్గొన్నారు అన్నదానం రక్తం దానం చేయాలి అనుకున్న వాళు సంప్రదించండి8333089722

# బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ గదర్ 2 వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్




గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగు ఎంటర్ టైన్మెంట్ ఇండస్ట్రీలో అత్యంత ఆదరణ పొందిన ఛానళ్లలో ఒకటైన జీ తెలుగు తన ప్రేక్షకులను అలరించేందుకు అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. వారం వారం సరికొత్త సినిమాలతో తెలుగు ప్రేక్షకులను అలరిస్తున్న జీ తెలుగు మరో బ్లాక్బస్టర్ హిట్ ని ఈ ఆదివారం కానుకగా అందించనుంది. 2023లో బాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్ల సునామీ సృష్టించిన గదర్2ని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా తెలుగులో ప్రసారం చేయనుంది. ఎమోషనల్ ఎంటర్ టైనర్ గదర్ 2, ఫిబ్రవరి 18 ఆదివారం సాయంత్రం 5:30 గంటలకు, మీ జీ తెలుగులో! తెలుగు ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న గదర్ 2 సినిమాను తెలుగు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా ప్రసారంచేయనుంది. అనిల్ శర్మ దర్శకత్వంలో 2001లో వచ్చిన బ్లాక్ బస్టర్ 'గదర్: ఏక్ ప్రేమ్ కథ'కు సీక్వెల్గా ఈ సినిమా తెరకెక్కింది. బాలీవుడ్ స్టార్యాక్టర్స్ సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ నటించిన ఈ చిత్రం 1971 ఇండో-పాకిస్థాన్ యుద్ధంలో తారా సింగ్ (సన్నీ డియోల్)ప్రయాణమే ప్రధాన ఇతివృత్తంగా తెరకెక్కింది. జైలులో ఉన్న తన కుమారుడు చరణ్జీత్సింగ్ (ఉత్కర్ష్ శర్మ) ను రక్షించడానికి పాకిస్థాన్ నుంచి తిరిగివచ్చిన తారా సింగ్ ఎలాంటి పరిస్థితులు ఎదుర్కొన్నాడు అనేది ఈ సినిమా కథ. థియేట్రికల్ రిలీజ్సక్సెస్ తర్వాత ఫిబ్రవరి 18న సాయంత్రం 5:30 గంటలకు జీ తెలుగులో ప్రసారం కానున్న 'గదర్ 2' ప్రేక్షకులకు అదిరిపోయే వినోదాన్ని పంచడానికి సిద్ధమైంది. కాబట్టి,తెలుగు ప్రీమియర్గా ప్రసారం కానున్నబాలీవుడ్ బ్లాక్ బస్టర్ సినిమా గదర్ 2ని జీ తెలుగు వేదికగా ఈ వారాంతంలో మీరూ మిస్సవకుండా వీక్షించండి!

# గజదొంగ వచ్చాక చిల్లర దొంగ ఇసుక దోపిడీ మొదలుపెట్టాడు



మంగళగిరి, మేజర్ న్యూస్: అమరావతికి ముఖద్వారమైన మంగళగిరిని దోపిడీకి కేంద్రంగా మార్చేందుకు ఏ-2 విజయసాయిరెడ్డి చిల్లర దొంగల్ని వెంటేసుకుని తిరుగుతున్నారని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ ఆరోపించారు. మంగళగిరి టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్లో శుక్రవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ చిల్లర రాజకీయాలు చేసే గంజి చిరంజీవిని, ఎన్నికలప్పుడు మాత్రమే కనిపించే కాండ్రు కమలను ప్రజలు ఆదరించే పరిస్థితి ఏమాత్రం కూడా లేదన్నారు. మంగళగిరిలో ఓటమి ఖాయమని తెలిసి కూడా బీసీలకు సీటిచ్చామంటూ వైసీపీ నాయకులు హడావుడి చేస్తున్నారని అన్నారు. చిల్లర దొంగలు, చిల్లర రాజకీయాలు చేసే వారిని వేసుకుని తిరిగినంత మాత్రాన మంగళగిరికి చేసిన ద్రోహం ప్రజలు మరచిపోరని ధ్వజమెత్తారు. విశాఖను రాజధాని అంటూ అక్కడ వేలాది ఎకరాల భూముల్ని గజదొంగ జగన్ రెడ్డి, ముసలి దొంగ విజయసాయిరెడ్డి కొల్లగొట్టారని, ఇప్పుడు మంగళగిరిలోని దేవాదాయ భూములు, పేదల భూములపై కన్నేశారని ఆరోపించారు. ప్రజలు అప్రమత్తంగా లేకుంటే మీ భూములన్నీ బొక్కేస్తారని అన్నారు. గుండిమెడ, పెదకొండూరులో ఇసుకను అక్రమంగా బొక్కేస్తున్నారని మండిపడ్డారు. ఈ దోపిడీల్లో తాడేపల్లి ప్యాలెస్, విజయసాయిరెడ్డి అలాగే చిల్లర దొంగ గంజి వాటా ఎంత అని ప్రశ్నించారు. చిల్లర దొంగ గంజి చిరంజీవి గురించి మంగళగిరి మొత్తం తెలుసునన్నారు. నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని నాశన చేసిన వారితో చేతులు కలిపినపుడే గంజి చిరంజీవి ఏంటో ప్రజలందరికీ అర్థమైపోయిందన్నారు. తాజాగా మరో నారీ శిరోమణి మంగళగిరి టికెట్ నాదే అంటూ హడావుడి చేస్తోందన్నారు. ఆమెకు పదవి ఉంటే కానీ ప్రజల ముందుకు రాదు. ఏనాడు ప్రజా సమస్యలను పట్టించుకోలేదు. కనీసం వారి విధీలో ఉన్న ప్రజలను కూడా పట్టించుకున్న పాపాన పోలేదనన్నారు. ఎంత సేపు ఇంటికి, ఢిల్లీకి తిరగడంతోనే ఆమెకు సరిపోయిందన్నారు. పదవి పైసలు ముడితే తప్ప ప్రజల్లోకి రాని ఈవిడ లోకల్, నాన్ లోకల్ అంటూ మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కాండ్రు కమల మంగళగిరిలో మరో నాయకుడిని రాజకీయంగా ఎదగనిచ్చిన దాఖలాల్లేవు. వేలాది మంది మహిళలు రాజధాని కోసం రోడ్డెక్కి ఉద్యమిస్తుంటే ఏనాడూ పట్టించుకోలేదన్నారు. పోలీసులు బూటుకాలుతో తన్నినప్పుడు నోరెత్తి మాట్లాడలేదు. అలాంటి ఈవిడ నారా లోకేష్ గురించి మాట్లాడటం హాస్యస్పదం అన్నారు. ఇప్పుడు దాదాపు 20 సీబీఐ, ఈడీ కేసుల్లో ఏ-2గా ఉన్న విజయసాయిరెడ్డితో కలిసి వచ్చి నియోజకవర్గాన్ని దోచుకోవడానికి ప్రయత్నిస్తే ప్రజలు తరుముతారని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం, ప్రజల కష్టాలు గురించి జగన్ రెడ్డికి గానీ, ఆ పార్టీ నాయకులకు గానీ తెలుసా అని ప్రశ్నించారు. కరకట్ట రోడ్డు ఎందుకు ఆగిపోయింది, పెట్టుబడులు ఎందుకు వెళ్ళిపోయాయి? అని ప్రశ్నించారు. కరోనా సమయంలో నారా లోకేష్ చేసిన సేవ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. మంగళగిరిలోని చేనేత కార్మిక సంఘం కార్యాలయాన్ని కూల్చినప్పుడు, ధర్మవరానికి చెందిన చేనేత కార్మికులను విజయవాడలో ఆర్ధనగ్నంగా కూర్చొపెట్టి కర్రలు, రాడ్లతో కొట్టినపుడు ఎక్కడున్నారని ప్రశ్నించారు. ప్రొద్దుటూరులో నందం సుబ్బయ్య అనే చేనేత వర్గానికి చెందిన వ్యక్తిని వైసీపీ రౌడీలు రాళ్లతో కొట్టి చంపేస్తే ఎందుకు నోరు తెరవలేదని పశ్నించారు. వారి కుటుంబానికి ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా రూ. 25 లక్షల ఆర్థిక సహాయం అందించడంతో పాటు వారి పిల్లలను భువనేశ్వరమ్మ చదివిస్తున్నట్లు తెలిపారు. వైసీపీ అధికార దాహానికి 19 మంది చేనేతలు బలైతే ఒక్క కుటుంటాన్ని అయిన గంజి చిరంజీవి గానీ, కాండ్రు కమల గానీ పరామర్శించారా? మంగళగిరిలో వైసీపీకి కనీసం డిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదని పసి పిల్లాడినడిగినా చెబుతారన్నారు. ఓడిపోయే సీటు ఇచ్చి బీసీలకు ఇచ్చామంటూ జగన్ రెడ్డి అవమానించాడని అన్నారు. నారా లోకేశ్ ఓడిపోయిన తర్వాత రోజు నుండే.. నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేశారు. అధికారంలో ఉన్న జగన్ రెడ్డి గానీ, వైసీపీ నేతలు గానీ ఒక్క రోడ్డైనా వేశారా? నారా లోకేశ్ 27 రకాల సంక్షేమ కార్యక్రమాలు సొంత డబ్బుతో చేస్తున్నారు. ఎంతో మంది బడుగు బలహీన వర్గాల వారికి ఉపాధి కల్పించారు. రానున్న ఎన్నికలలో నారా లోకేష్ ను భారీ మెజారిటీతో మంగళగిరి ప్రజలు గెలిపించనున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, మంగళగిరి పట్టణ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఊట్ల దుర్గామల్లేశ్వరి, మాజీ కౌన్సిలర్ కాటబత్తుని నిర్మల పాల్గొన్నారు.

# 8వ వార్డులో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం



పొన్నూరు మేజర్ న్యూస్ : పట్టణం కాబిన్ పేట లో సచివాలయం వద్ద జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు బొద్దులూరి రంగారావు పాల్గొని మాట్లాడుతూ ఆరోగ్య మే మహా భాగ్యం. ప్రజలందరు ఆరోగ్యం గా ఉండాలని.. అందరికి అన్నిరకాల పరీక్షలు చేసి ఉచితంగా నిరంతరం గా ప్రతినెలా మందులు ఇస్తా రని తెలిపారు. పట్టణ వైసీపీ మహిళా అధ్యక్షురాలు మూ కిరి అనిల కుమారి మాట్లాడు టు ప్రస్తుతం జరుగు తున్న అభివృద్ధి నిరంతరం గా జరగాలంటే రానున్న ఎన్నిక ల లో అందరూ జగనన్న ను బలపర చాలని విజ్ఞప్తి చేసినారు. ఇంకా ఈ సభలో గేరా కుమారి, షేక్ షర్మిల.. మునిసిపల్ అధికారులు కామేశ్వర రావు, శ్రీనివాస రావు, డాక్టర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిలారిని కలిసిన జిల్లా వర్ఫ్ బోర్డు సభ్యులు



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య ను శుక్రవారం గుంటూరు కార్యాలయంలో జిల్లా వర్ఫ్ బోర్డు వైస్ ప్రెసిడెంట్ మస్తాన్, జాయింట్ సెక్రటరీ షేక్ సుభాని, డైరెక్టర్ సయ్యద్ సుభాని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. పెదకాకాని గ్రామంలోని బాబా దర్గా అభివృద్ధికి కృషి చేసిన సందర్భంగా ఎమ్మెల్యే కిలారి రోశయ్యను సత్కరించినట్లు బోర్డు సభ్యులు తెలిపారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి తన వంతు కృషి చేస్తానని కిలారి వెంకట రోశయ్య హామీ ఇచ్చారు .బోర్డు సభ్యులకు ఎమ్మెల్యే కిలారి కృతజ్ఞతలు తెలిపారు.

# జగన్ మరోసారి మోసానికి సిద్ధం దళిత నేతలు వెల్లడి



తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి పెన్షన్ పెంచుతామని సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రకటించడం అమరావతిలో పేదలను మరోసారి మోసం చేస్తానికి సిద్ధపడ్డాడని అమరావతి దళిత నేతలు విమర్శించారు శుక్రవారం రాజధాని తుళ్లూరులోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నిరసన వ్యక్తం చేశారు గత ఎన్నికలలో అమరావతి లోని పేదలకు 5000 ఇస్తానని చెప్పి ఐదు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఇవ్వలేదని మరోసారి ఇస్తానని చెప్పి ఓట్లు దండుకునేందుకు పన్నాగం పన్నాడని ఆరోపించారు గత రెండు సంవత్సరాలుగా బడుగు బలహీన వర్గాలు దళిత వర్గాలకు చెందిన అసైన్డ్ రైతులకు కౌలు ఇవ్వని ముఖ్యమంత్రి నేడు రాజధాని పేదలకు 5000 ఇస్తామంటూ హామీ ఇవ్వడంపై అమరావతి లోని రైతాంగం పేదలు ఆలోచన చేయాలని అన్నారు రాష్ట్రాన్ని సర్వనాశనం చేసి అమరావతిని నిర్వీర్యం చేసి నేడు కల్లబొల్లి మాటలు చెబుతూ ఈ రాష్ట్ర ప్రజానీకాన్ని మోసం చేసేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి సిద్ధపడ్డాడని ఆరోపించారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దనేకుల వెంకట సుబ్బారావు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్ రాష్ట్ర తెలుగు యువత ఉపాధ్యక్షుడు పుట్టి రామచంద్రరావు గ్రామ టిడిపి అధ్యక్షుడు కాటా అప్పారావు తెలుగుదేశం పార్టీ సీనియర్ నేతలు జొన్నలగడ్డ కిరణ్ కుమార్ ఉప్పలపాటి సాంబశివరావు జమ్ముల అనిల్ షేక్ సాహెబ్ జాన్ గుమ్మా లక్ష్మీనారాయణ కోకిల దళిత జేఏసీ నేతలు చిలకా బసవయ్య జొన్నకూటి ఏడుకొండలు చేకూరి రవి అంకం సువర్ణకమల ఐ టి డి పి నాయకులు తల తోటి సురేంద్ర సరిగల డేవిడ్ కట్టా నరసింహారావు పాలకాయల వీరయ్య మండలంలోని వివిధ విభాగాలు చెందిన టిడిపి నేతలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైకాపాకు చెందిన నాయకులు టిడిపిలో చేరిక



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం గొళ్ళమూడిపాడు గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పొన్నూరు మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మరియు సంగం డెయిరీ చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ సమక్షంలో శుక్రవారం చింతలపూడి లోని ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ స్వగృహం వద్ద దొంతి పోయిన నాగేశ్వరరావు, ఖగ్గా భావనారాయణ, తాడిశెట్టి వీరస్వామి, పెరుగు రాంబాబు, పెరుగు ఏడుకొండలు, పెరుగు గోపి, బ్రహ్మంపట్ల రాంబాబు, కంకిపాటి రమేష్ బాబు, కనకదండ సంజీవ్ కుమార్, ఖగ్గా వీరరాఘవయ్య, ఖగ్గా తిరుపతి రాయుడు, తాడిశెట్టి వెంకటేష్, పాలపర్తి నాగేశ్వరరావు, పమిడి హరీష్, ఖగ్గా వెంకటేశ్వర్లు, వెల్పూరి రామకోటేశ్వరరావు, వెల్పూరి సాంబశివరావు, వేల్పూరి నాగరాజు, నందనం నాగాంజనేయులు, వేల్పూరి వెంకటేశ్వర్లు, వేల్పూరి అనిల్ ల కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గెలుపుకు శక్తి వంచన లేకుండా పనిచేసి భారీ మెజార్టీతో గెలిచే విధంగా తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్లమూడి పాడు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు ఉప్పాల వెంకట శివ, మరియు గ్రామ పార్టీ అధ్యక్షులు వెంకటకృష్ణ, పొన్నూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, పొన్నూరు పట్టణ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, నిడుబ్రోలు గ్రామ పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి సుధీర్, పొన్నూరు నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫిరోజ్ ఖాన్, పొన్నూరు నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, నాయకులు బాజీ సాహెబ్, కత్తుల రవి కిరణ్, చలం శెట్టి సీతారామయ్య, మయూరి స్టూడియో అధినేత అబ్దుల్లా, ఫైజుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : కలెక్టరేట్ లో డి.ఆర్.సీ మీటింగ్ హాల్ లో జరిగిన ఈ హెచ్ ఎస్ జిల్లా సమన్వయ సమావేశంలో ఉద్యోగుల సమస్యల మీద, ఈ.హెచ్.ఎస్ కార్డ్స్ మీద విశ్రాంత ఉద్యోగులు , ఉద్యోగులు ఉపాధ్యాయులకు ఇప్పుడు ఇస్తున్న వైయస్సార్ ట్రస్ట్ పరిమితిని 2,00,000/- నుంచి 10,00,000/- వరకు పెంచాలని కోరారు. ట్రస్ట్ ఇచ్చిన స్మార్ట్ కార్డులు ఏ మాత్రం ఉపయోగకరంగా లేవని, మాకు స్మార్ట్ కార్డు అవసరం లేదు స్మార్ట్ వైద్యం కావాలని సంబంధిత జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ జి.విజయ్ ప్రకాష్ ని కలిసి జిల్లా కమిటీలో తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లాలని డిస్ట్రిక్ కోఆర్డినేటర్ ని కోరిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు చాంద్ భాషా . జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కరీముల్లా షేఖాదరి కోరారు. అలాగే జిల్లా కమిటీ యొక్క మినిట్స్ ను కూడా వచ్చే మీటింగ్ లో అందజేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగినది. రాష్ట్ర స్థాయిలో మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులను వైయస్సార్ ట్రస్ట్ నందు పెండింగ్ లో ఉన్న వాటిని క్లియర్ చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని, వాటి కొరకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని, ట్రస్ట్ సీఈవో గారి దృష్టికి తీసుకొని వెళ్ళి పరిష్కారం చేయాలని డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ విజయ ప్రకాష్ ను కోరారు. వారు స్పందించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకొని వెళ్తాను అని చెప్పారు. ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులతో పాటు నగర శాఖ అధ్యక్షులు నాగేశ్వరరావు, భరత్ కుమార్ , జాన్, పెన్షనర్ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ మత్తయ్య ,వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ వి ఆర్ అండ్ జె సి లో ముగిసిన కొలరిడో-2024





గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాలలో ఘనం గా ముగిసిన "కొలరిడో-2024" నేషనల్ ఫెస్ట్ విద్యార్థుల విజ్ఞానం, వినోదాత్మకత, క్రీడల్లో తమ నైపుణ్య ప్రతిభను చాటుకునేందుకు దేశ నలుమూలల నుండి 5,400 మంది భారీ సంఖ్యలో విద్యార్థులు తమ కళాశాలకు రావడం గర్వకారణం గా ఉందని ఆర్.వి.ఆర్, జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. స్థానిక చౌడవరం లోని ఆర్.వి.ఆర్ %డ% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల 39 వ వార్షికోత్సవ వేడుకలను పురస్కరించుకొని కళాశాలలో గత రెండు రోజుల నుండి "కొలరిడో-2024" పేరుతో జరుగుతున్న టెక్నికల్, సాంస్కృతికం, క్రీడల విభాగాల జాతీయ స్థాయి పోటీలు ది: 16-02-2024న శుక్రవారం నాడు ఘనంగా ముగిసాయి. ఈ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచేందుకు ఉత్సాహకత చూపారు. వివిధ విభాగాల్లో జరిగిన ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు అతిథుల చేతుల మీదుగా మొత్తం 5 లక్షల రూపాయల ప్రోత్సాహక నగదు బహుమ తులను, సర్టిఫికెట్ లను అందజేశారు. ఎప్పటికప్పుడు మారుతున్న ఆధునిక టెక్నాలజీని జయించే క్రమంలో విద్యార్థుల్లో నెలకొన్న పోటీ లో, ఇటువంటి పోటీలు వారికి శారీరక, మానసిక ఉత్సాహాన్ని నింపడం తో పాటుగా నూతన పరిచయాలు ఆనంద అనుభూతిని కలుగజేస్తాయని కళాశాల సెక్రటరీ %డ% కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాల కృష్ణ, కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. 17 వ తారీకున జరిగే కళాశాల 39 వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్ఝా సాంబ శివరావు, ప్రముఖ సినీ హీరో తొట్టెంపూడి గోపీ చంద్ పాల్గొనున్నారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు.

**సిద్దార్థ్ రాయ్ చిత్ర బృందం సందడి :** "కొలరిడో-2024" నేషనల్ ఫెస్ట్ బహుమతుల ప్రధానోత్సవంలో విడుదలకు సిద్ధంగా వున్న నూతన తెలుగు చలన చిత్రం "సిద్దార్ధ్ రాయ్" చిత్ర బృందం కళాశాలను సందర్శించి కొంత సేపు విద్యార్థులతో తమ చిత్ర అనుభవాలను పంచుకొంటూ వారితో కలిసి డాన్స్ చేసి సందడి చేసారు. విద్యార్థులు యుక్త వయసులో ప్రేరేపితమయ్యే చెడు వ్యసనాలకు లోనవకుండా ఉంటూ, సినిమాల్లో వినోదాన్ని మంచి సందేశాన్ని మాత్రమే స్వీకరిస్తూ సమాజం లో ఉత్తమ విద్యార్థులుగా రాణించాలని ఈ సందర్భంగా చిత్ర బృంద సభ్యులు విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సినీ హీరో, హీరోయిన్ లు దీపక్ సరోజ్, తన్వీ నేగి, మరియు తదితర చిత్ర బృందాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్ మెమొంటోలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో కళాశాల అకడమిక్ అండ్ ఆర్%డ%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %డ% అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాస రావు, కార్యక్రమ నిర్వాహక కన్వీనర్ డా: పొన్నం కిశోర్, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు , కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ విద్యార్థికి పీహెచ్‌డీ



చేబ్రోలు, మేజర్ న్యూస్ : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ %--% కోర్ ఇంజనీరింగ్ విభాగంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ మెకానికల్ విభాగానికి చెందిన గరిగిపాటి పృథ్వి రాజు అనే విద్యార్థికి విజ్ఞాన్స్ యూనివర్సిటీ శుక్రవారం పీహెచ్‌డీ పట్టా అందజేసిందని వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ " ప్రిపరేషన్, క్యారక్టరైజేషన్ అండ్ కంప్యుటేషనల్ మెషినింగ్ స్టడీస్ ఆన్ అల్యూమినియం సిలికాన్ 7%--% సిలికాన్ కార్బైడ్ కాంపోసైట్" అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలియజేశారు. ఈయనకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ మెకానికల్ విభాగానికి చెందిన మాజీ ప్రొఫెసర్ కే.బాలమురుగన్ గైడ్‌గా వ్యవహరించారని పేర్కొన్నారు. పీహెచ్‌డీ పట్టా పొందిన గరిగిపాటి పృథ్వి రాజును ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

# ఈనెల 28న వసంతోత్సవ సభ




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : ప్రకృతికవి, గాయకులు , తత్వకవి జయరాజు అందించిన "శిలా నీవే.... శిల్పి నీవే.... శిల్పం నీవే "తత్వ గీతం వసంతోత్సవ సభను ఈనెల 28న సాయంత్రం గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరుగుతుందని కవులు , గాయకులు, కళాకారులు, సమాజాభివృద్ధిని కాంక్షించే వారు అధిక సంఖ్యలో హాజరై సభను జయప్రదం చేయవలసిందిగా జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ,వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ పిలుపునిచ్చారు. ఈనెల 16వ తేదీన గుంటూరులో జన చైతన్య వేదిక హాల్లో ప్రముఖ తత్వవేత్త, రచయిత జయరాజుతో ముఖాముఖి కార్యక్రమానికి చంద్ర నాయక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయరాజు ప్రసంగిస్తూ " శిలా నీవే... శిల్పి నీవే... శిల్పం నీవే తత్వ గీతాన్ని లక్షలాది మంది ఆదరించారని, తద్వారా జీవితం సార్థక మైందని అన్నారు. సమాజంలో ఆటుపోట్లు ఉంటాయని, చీకటి, వెలుతురులు కొనసాగుతాయని ప్రతి మనిషి అర్థం చేసుకో వాలన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లం రెడ్డి లక్ష్మణ రెడ్డి ప్రసంగిస్తూ ఆట, మాట, పాటల ద్వారా సమాజంలో మార్పు తేగలమన్నారు. సంపూర్ణ అక్షరస్యత ఉద్యమంలో వేలాది మంది కళాకారులు తమ కళా రూపాల ద్వారా అక్షరాస్యత ఉద్యమానికి ప్రేరణ కలిగించారన్నారు. ఈనెల 25 నుండి మార్చ్ 8 వరకు ఓటు వేద్దాం -ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం అనే నినాదంతో రాష్ట్రస్థాయి కళాజాతను నిర్వహిస్తున్నా మని తెలిపారు. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు ప్రత్యూష సుబ్బారావు ప్రసంగిస్తూ జయరాజు రచనలు ప్రజల మధ్య ఐక్యతను పెంచేవిగా, ఆలోచింప చేసేవిగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు చంద్ర నాయక్ జయరాజు రచించిన అభ్యుదయ గీతాలను ఆలపించారు. ఈ సందర్భంగా జయరాజు తత్వగీతం ద్వితీయ ముద్రణ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్య మండలి రాష్ట్ర కోశాధికారి ఆర్ .పిచ్చయ్య , కొరటిపాటి పావని, స్టేట్ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇమ్రాన్ మోటివేషనల్ స్పీకర్ స్టేట్ రాష్ట్ర కోఆర్డినేటర్ అబ్బురి కోటేశ్వరరావు తదితరులు ప్రసంగించారు.

# ఉమా రెడ్డి వెంకటరమణను భారీ మెజార్టీతో గెలిపిస్తాం



పెదకాకాని మేజర్ న్యూస్: గుంటూరు పార్లమెంటు వైసీపీ అభ్యర్థిగా ఉన్న ఉమారెడ్డి వెంకటరమణను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డ్ కమిటీ సభ్యులు నంబూరు సుభాని పేర్కొన్నారు శుక్రవారం పొన్నూరు శాసనసభ్యులు కిలారి వెంకటరొసైతో కలిసి తన సహచర కమిటీ సభ్యులతో కలిసి గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి కుమార్ రెడ్డి వెంకటరమణ ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు పార్లమెంట్ పరిధిలోని ప్రతి గ్రామంలో వ్యక్తిగతంగా పర్యటించి ఉమా రెడ్డి వెంకటరమణ గెలుపుకు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు

# 1.93 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**చందర్లపాడు, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** మండలంలోని కాంద్రపాడు గ్రామంలో డిస్ట్రిక్ మినరల్ ఫౌండేషన్ నిధులు రూ.1.93 కోట్లతో కోనాయపాలెం నుండి కాంద్రపాడు వయా పెద్దవరం వరకు ఏర్పాటు చేయనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు శుక్రవారం శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం రోడ్ల నిర్మాణ పనులకు పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తుందని.. ఇప్పటికే నియోజకవర్గంలో రూ. కోట్లతో పలు పల్లెలకు రోడ్లను ఏర్పాటు చేశామని తెలిపారు. గ్రామాలను సైతం అభివృద్ధి పథంలో పయనించేలా సీఎం జగనన్న ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గతంలో పాలించిన తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణాల పేరిట కోట్ల రూపాయల అవినీతికి పాల్పడి.. నాసిరకం రోడ్లను నిర్మించి డబ్బులను దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణ పుష్కరాల పేరిట తారు రోడ్లకు అతుకులు వేసి.. కోట్ల రూపాయలు కాజేశారని గుర్తు చేశారు. కానీ జగనన్న ప్రభుత్వంలో సంక్షేమానికి తోడుగా అభివృద్ధికి కూడా సమ ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నట్లు వివరించారు. చాలాకాలంగా కాంద్రపాడు రహదారి నిర్మించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారని.. పలుమార్లు ప్రభుత్వానికి నివేదికలు పంపించి.. రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించామని చెప్పారు. ఇప్పటికే నియోజకవర్గంలో కంచికచర్ల టు పెద్దాపురం రోడ్డును ఏర్పాటు చేశామని.. పట్టణంలో కూడా రోడ్ల విస్తరణ పనులను ప్రారంభించామని.. తుది దశకు పనులు వచ్చాయని.. రానున్న రోజుల్లో రోడ్ల అభివృద్ధిపై మరింత దృష్టి పెట్టి.. అన్ని రోడ్లను అభివృద్ధి చేస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ రోడ్లపై దుష్ప్రచారాలను చేస్తూ.. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు.. నిత్యం విషప్రచారాలు చేస్తున్నాయని.. తెలుగుదేశం పార్టీ బూటకపు మాటలను ప్రజలంతా గమనిస్తున్నారని.. త్వరలోనే వారికి మరోసారి ప్రజలు బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రజల భవిష్యత్ విధ్వంసం చేసిన జగన్



**నందిగామ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** పట్టణంలోని కాకాని నగర్‌లో మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య శుక్రవారం నాడు వారి కార్యాలయంలో 'రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు' పుడుతుంది అని అన్నారు. ఒక ప్రకటనలో మాట్లాడుతూ రాజధాని ఫైల్స్ సినిమా విషయంలో ప్రభుత్వ కుట్రలు కోర్టు తీర్పుతో బద్దలయ్యాయి. రాజధాని విషయంలో జగన్ చేసిన విష ప్రచారం, అమరావతి విధ్వంసంపై సినిమాలో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఒక పాలకుడి కుట్రలతో ప్రజా రాజధాని ఎలా విధ్వంసం అయ్యిందో చూపించారు. వేల కోట్ల ప్రభుత్వ సంపదను ఒక సైకో ఎలా నాశనం చేశాడు, రైతులు, మహిళల పట్ల ఎంత దారుణంగా వ్యవహరించాడు అనే నిజాలు అన్నీ ఈ సినిమా ద్వారా ప్రజల్లోకి వెళతాయి.జగన్ కు వణుకు మొదలైంది.జగన్ రాజధాని ఫైల్స్ సినిమాపై తప్పుడు ఆరోపణలతో సొంత పార్టీ నేతల ద్వారా కేసులు వేశారు.అడుగడుగునా సినిమాను అడ్డుకునేందుకు అన్ని రకాల కుట్రలు చేశారు.సినిమాలో పెద్ద నటులు నటించకుండా అడ్డుకున్నాడు. ఒక వేళ నటిస్తే ఇబ్బందులు అని వారినీ భయపెట్టాడు. అనేక ఇబ్బందులు పెట్టాడు. జగన్ తీరు మొదటి నుంచి అంతే....తనకున్న అధికారం ద్వారా సామాన్యులపై యుద్ధం చేస్తాడు.గతంలో మూడు రాజధానుల విషయంలో ఏం జరిగిందో చూశాం. ఇప్పుడు రాజధాని సినిమా విషయంలోను అదే చేస్తున్నాడు.ఒక ముఖ్యమంత్రి వందల వేల కోట్లు పెట్టి ప్రజలకు వ్యతిరేకంగా యుద్ధం చేయడం అనేది మనం అమరావతి విషయంలోనే చూశాం.మూడు రాజధానుల బిల్లును వ్యతిరేకించారని శాసన మండలినే రద్దు చేశాడు.అమరావతి విధ్వంసం వల్ల రాష్ట్రం లక్షల కోట్ల సంపద నష్టపోయింది. జగన్ సినిమా అయిపోయింది. ఇప్పుడు కోర్టు తీర్పుతో సైకో విధ్వంసాన్ని ప్రజలకు చూపే రాజధాని ఫైల్స్ సినిమా మళ్లీ మొదలవుతుందని అన్నారు.

## రాఘవాపురంలో గ్రామీణ బంద్



**రెడ్డిగూడెం మేజర్ న్యూస్ :** మోడీ దుష్పరిపాలనను నిరశిస్తూ దేశ వ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్య వేదిక ఇచ్చిన పిలుపుమేరకు ఈ రోజు రెడ్డిగూడెం, రాఘవాపురంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గ్రామీణ బంద్ జరిగింది. ఈ సందర్భంగా రాఘవాపురం, ముదిరాజులపేటలో మహిళలు, పురుషులు ప్రదర్శన జరిపి సభ నిర్వహించారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు నమ్మిక శ్రీనివాసరావు మాట్లాడుతూ మోడీ, అమిత్‌షాల ముదనష్టపాలనతో ప్రజలు ముఖ్యంగా రైతులు, కూలీలు అనేక కష్టాలపాలయ్యారని, ఉపాధి కూలీలకు ప్రతి ఒక్కరికి 200 పనిదినాలు, రోజుకూలీ రూ. 600లు ఇవ్వాలని సంవత్సరాల తరబడి ఉద్యమాల రూపంలో అడుగుతున్న బీజేపీ ప్రభుత్వానికి నిమ్మకునిరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని, ధరలు పెంచి పేదలను ఆకలి మంటలకు గురి చేస్తుందని తీవ్రంగా విమర్శించారు. మోడీ, బీజేపీని గద్దె దించినప్పుడే ఈ దేశానికి ప్రజలకు విముక్తి కలుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ములకజమలమ్మ, చిట్టేటి నాగలక్ష్మీ, గంధం శివకన్య, మల్లేశ్వరి, కన్నా సురేంద్ర, చిట్టేటి లక్ష్మీనారాయణ, నమ్మిక శ్రీను, చిట్టేటి నాగేశ్వరరావు, తదితరులు నాయకత్వం వహించారు.



## దేశవ్యాప్త గ్రామీణ భారత్ బంద్

**నందిగామ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్పోరేట్-మతతత్వ విధానాలను వ్యతిరేకించాలి అని కోరుతూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేశారు. పట్టణంలోని మున్సిపల్ ఆఫీస్ నుండి ర్యాలీగా బయలుదేరి గాంధీ సెంటర్లో సభ అనంతరం ముగించారు. ఈ సందర్భంగా సిఐటియు ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి కె. గోపాల్,రైతు సంఘం జిల్లా కార్యదర్శి చుండూరు సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్పొరేట్, మతతత్వ విధానాలను వ్యతిరేకిస్తూ 2024 ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాలు,ఫెడరేషన్లు, సంయుక్త కిసాన్ మోర్చా నిర్ణయించాయి.ఆరోజు 'పట్టణ, మండలాల్లో సమ్మె గ్రామీణ బంద్ సందర్భంగా నిర్వహించే ప్రదర్శన, సభల్లో ఉద్యోగ,కార్మికులందరూ పాల్గొన్నారు అని తెలియజేశారు. కాంట్రాక్ట్ విధానం అన్ని రంగాల్లో మరింత పెంచి శ్రమ దోపిడీ గురిచేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు సయ్యద్ ఖాసిం,ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, ప్రజాసంఘాల నాయకులు రవి శేఖర్,జంగా దామోదర్,బచ్చల కూరలాజరు,రైతు సంఘం నాయకులు ఎర్ర శీను, చెరుకుమిల్లి పిచ్చయ్య,రాయుడు కోటేశ్వరరావు, కట్టా చామంతి,అంజి,వీరయ్య, మున్సిపల్ కార్మికులు సలికేటి నరేష్,సైదా,మాణిక్యం,దాసు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖన వ్యాస రచన పోటీలు




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్టణం చాప్టర్ వారు స్థానిక రామానాయుడుపేటలోని శ్రీ బాలాజీ విద్యాలయం హై స్కూల్‌లో చిత్ర లేఖన వ్యాస రచన పోటీలు మాన్యుమెంట్స్ అను అంశం పై నిర్వహించారు. 180 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మెరుగైన ప్రదర్శన కనబరచిన వారికి ప్రశంస పత్రాలు సంస్థ కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాసరావు అందచేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందచేశారు. విద్యార్థుల కు ప్రశంసపత్రాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో డా ఉడత్తు శ్రీనివాస రావు, కో కన్వీనర్ సామా కృష్ణారావు, మాజేటి లక్ష్మి కాంతం, పల్లపోతు సుబ్రహ్మణ్యం, బ్యాంకు చైర్మన్ సుబ్రహ్మణ్యం, టీచర్ సానపరెడ్డి ఈశ్వరి, అధినేత చంద్ర శేఖర్ పాల్గొన్నారు. డా ఉడత్తు మాట్లాడుతూ ఇటువంటి పోటీల వల్ల విద్యార్థుల సృజనాత్మక పెరుగుతుందన్నారు.

## లేబర్ కోడ్‌లను రద్దుచేయాలి



**గన్నవరం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** కేంద్రంలోని బిజెపి మతోన్మాద, ప్రజా వ్యతిరేక పార్టీని ఓడించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె. వెంకటేశ్వరరావు అన్నారు. రైతాంగానికి తీవ్ర నష్టదాయకమైన నల్ల చట్టాలను రద్దుచేయాలని, కార్మిక వర్గానికి నష్టం చేసే లేబర్ కోడ్ లను రద్దుచేయాలని దేశవ్యాప్తంగా గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మె పిలుపులో భాగంగా శుక్రవారం గన్నవరంలో జరిగిన నిరసన కార్యక్రమం లో వెంకటేశ్వరరావు మాట్లాడుతూ 13 నెలల పాటు దేశ రాజధాని ఢిల్లీలో రైతాంగం చేసిన వీరోచిత పోరాట ఫలితంగా వ్యవసాయ రంగంలో తీసుకొని వచ్చిన నల్ల చట్టాలను పార్లమెంటులో ఉపసంహరణ చేస్తామని ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారు అని ఇలాంటి రైతు, కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించడం ద్వారానే రైతులకు కార్మిక వర్గానికి మనుగడ ఉంటుందని అన్నారు. ఏపీ రైతు సంఘం మండల కార్యదర్శి సాంబశివరావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం రాక పూర్వం కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో 4 లేబర్ కోడ్ లను అమలు చేయడం ద్వారా కార్పొరేట్ సంస్థలకు కార్మిక వర్గాన్ని తాకట్టుపెట్టాలని యోచిస్తోంది అని అన్నారు. ఇలాంటి రైతు, కార్మిక వ్యతిరేక మతోన్మాద బిజెపిని ఓడించడమే లక్ష్యంగా కార్మిక వర్గం పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలోఅవుటపల్లి సాంబయ్య, మల్లంపల్లి జయమ్మ, ఆంజనేయులు, అనుమోలు వెంకటేశ్వరరావు, ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**గన్నవరం, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో న్యూ లైన్ ఎలెక్షన్ వర్క్ నిమిత్తం 11కె.వి పురుషోత్తపట్నం ఫీడర్ ఈ రోజు ఉదయం 08 గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సిపిడిసిఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి. హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు కొండపావులూరు, పురుషోత్తపట్నం, గోపవరం గూడెం, కట్టుబడిపాలెం, ముదిరాజ్ పాలెం, వెంకట నరసింహపురం కాలనీ, ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు, వ్యవసాయ వినియోగదారులు, వ్యాపార వినియోగదారులు, పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

## చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్టు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ రూరల్ మండలంలో చోరీలకు పాల్పడుతున్న జగదీష్ అనే దొంగను పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. దొంగ వద్ద స్వాధీనం చేసుకున్న బంగారు ఆభరణాలను మీడియా ముందు శుక్రవారం ప్రదర్శించారు. మల్లాయిపాలెం టిడ్కో ఫ్లాట్లు, లక్ష్మీ నగర్ కాలనీలో జగదీష్ అనే వ్యక్తి చోరీలకు పాల్పడినట్లు రూరల్ సీఐ ఏసుబాబు చెప్పారు. రూ. 6.72 లక్షల విలువచేసే 112 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నామని సిఐ మీడియాకు చూపారు. తాలూకా ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మృతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుడిసేవ దుర్గా రమేష్ మృతి చెందారు. 1989 నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో గణిత శాస్త్ర అధ్యాపకునిగా వేలాది మంది విద్యార్థులను తీర్చి దిద్ది గత రెండు సంవత్సరాలుగా కళాశాల ప్రిన్సిపాల్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న గుడిసేవ దుర్గా రమేష్ ఇటీవల తీవ్ర అస్వస్తతకు గురికాగ చికిత్స పొందుతూ శుక్రవారం మరణించారు. మృతి వార్త తెలుసుకున్న కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి ఆయన సేవలను గుర్తుచేసుకున్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భవంతుడిని ప్రార్థిస్తూ ప్రిన్సిపాల్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళ్ళు అర్పించిన వారిలో ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ ఎన్‌వి నరసింహారావు, సింగం దిలీప్, అన్నపరెడ్డి శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

## నిత్యావసర సరుకులను ప్రతి కార్డుదారునికి అందించాలి

**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** నిత్యావసర సరుకులను ప్రతి కార్డుదారునికి అందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ డా.పి.సంపత్ కుమార్ తెలిపారు. ప్రతినెల 17వ తేదీ మధ్యాహ్నం వరకు పంపిణీ చేస్తున్న రేషన్ సరుకులు కొంతమంది వినియోగదారులు పొందలేకపోతున్నారనే విషయం దృష్టిలో పెట్టుకుని 17వ తేదీ శనివారం మధ్యాహ్నం నుండి సంబంధిత గ్రామ వార్డు సచివాలయాల వద్ద మిగిలిన కార్డుదారులకు సమాచారం ఇచ్చి నిత్యావసర సరుకులను పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఎండియు వాహనాల ద్వారా బియ్యం, పంచదార, కందిపప్పు వంటి నిత్యవసర సరుకులను అందిస్తున్న ఆపరేటర్లు వారికి నిర్దేశించిన ప్రాంతాలలోని వార్డు సచివాలయాల వద్ద వాహనాల ద్వారా ఆయా ప్రాంతాలలోని కార్డుదారులకు రేషన్ సరుకులు అందించాలని ఈ ప్రకటనలో ఆదేశించారు. జిల్లాలోని రైస్ కార్డుదారులందరు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. జిల్లాలోని రేషన్ పంపిణీ వాహనాల ఆపరేటర్లు నిత్యావసర సరుకుల పంపిణీని శనివారం మధ్యాహ్నం వరకు కార్డుదారుల ఇంటి వద్దకు, మధ్యాహ్నం నుండి గ్రామ/ వార్డు సచివాలయాల వద్ద మిగిలిన కార్డుదారులకు సమాచారము అందించి పంపిణీ చేయాలని జాయింట్ కలెక్టర్ పి. సంపత్ కుమార్ ఆ ప్రకటనలో తెలిపారు.

## వాటర్ హౌస్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన మేయర్



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని వాటర్ హౌస్‌ని ఆకస్మికంగా తనిఖీ చేసిన నగర మేయర్ చిటికిన వెంకటేశ్వరమ్మ వాటర్ హౌస్‌లో మోటార్లు పని చేయటం లేదని మేయర్ దృష్టికి రావడం జరిగింది. వెంటనే రిపేర్ చేసి తాగునీటికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండాలి అని ఎలక్ట్రికల ఎఈ సాయి ప్రసాద్ కి పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ లు మడపాటి విజయ లక్ష్మి, శీలం భారతి, కో ఆప్షన్ సభ్యులు మట్టా తులసమ్మ పాల్గొన్నారు.

## రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ రెడ్డి వెన్నులో వణుకు పుడుతోందని మాజీ పార్లమెంట్ సభ్యులు, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు ఓ ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా కొనకళ్ల నారాయణరావు మాట్లాడుతూ ఒక్క సినిమాను చూసి ముఖ్యమంత్రి భయపడడం ఇదే తొలిసారని రైతుల బతుకు చిత్రం పై తీసిన సినిమాను అడ్డుకునే నీచ స్థితికి జగన్ ప్రభుత్వం దిగజారిందన్నారు. అదే విధంగా సామాజిక బాధ్యతతో సినిమా తీస్తే జగన్ రెడ్డికి వచ్చిన నష్టం ఏంటని ఈ సందర్భంగా ప్రశ్నించారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో మరింత వ్యతిరేకత వస్తుందనే భయంతో వైసీపీ కోర్టుకు వెళ్లిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి ఆలోచనలతో ఉజ్వల భవిష్యత్తు

**- కె యూ ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి**




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** విద్యార్థులలో నైపుణ్యం పెంచేందుకు ముఖ్యమంత్రి వై ఎస్ జగన్మోహన్ రెడ్డి తీసుకుంటున్న చర్యలు వల్ల వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పేర్కొన్నారు. మీ ఇంటి ముంగిటకు అంతర్జాతీయ విద్య (ఎడెక్స్) కార్యక్రమము ను ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ లో ఉపకులపతి ఆచార్య జి జ్ఞానమణి పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న విశాఖపట్నం ఆంధ్రా విశ్వవిద్యాలయం లో నిర్వహించిన స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ లో పాల్గొనడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు వల్ల విద్యార్థులు ఉన్నత స్థానాలలో స్థిరపడతారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ మేరీ స్టెల్లా కళాశాల విద్యార్థిని, నైపుణ్య కోర్సు ల సమన్వయకర్త జి అంజలి తన అభిప్రాయాలను ముఖ్యమంత్రి తో పంచుకున్నారు. కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి తో సహా మూడు విశ్వవిద్యాలయాల ఉపకులపతి లకు ముఖ్యమంత్రి తో మాట్లాడే అవకాశం దక్కింది. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా పి వీర బ్రహ్మాచారి పాల్గొన్నారు.

# మూడవ దశ రీసర్వే ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నాం





**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** మూడవ దశ రీసర్వే ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎస్. డిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్ రెడ్డికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న రీసర్వే మూడోవ దశ పనుల ప్రగతి, ఆరోగ్యం వైద్య కుటుంబ సంక్షేమం ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ ఉపాధి హామీ పనుల్లో భాగంగా కరువు మండలాల్లో వేజ్ జనరేషన్ తదితర అంశాలపై శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్ రెడ్డి అన్ని జిల్లా కలెక్టర్లు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కన్ఫెరెన్స్ ద్వారా సమీక్షించారు. నగరంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో మూడోవ దశ రీసర్వే ప్రక్రియ వేగవంతంగా నిర్వహిస్తున్నామన్నారు. మూడోవ దశ రీసర్వేలో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. రీసర్వే పూర్తైన 107 గ్రామాలలో 1,44,640 సరిహద్దు రాళ్లను పాతే ప్రక్రియ చేపట్టామని వీటిలో 57 కు పైగా గ్రామాలు పూర్తిచేయగా మిగిలిన వాటిని ఈ నెల 18 లోగా పూర్తిచేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. జగనన్న శాశ్వత భూ హక్కు భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలోని 16 మండలాల్లో 300 గ్రామాల్లో మూడు దశల్లో రీసర్వే చేపట్టగా అన్ని గ్రామాల్లోను డ్రోన్ ఫ్లై పూర్తిచేశామన్నారు. ఇప్పటికే 102 గ్రామాలు రీసర్వే పూర్తయి 13వ నోటిఫికేషన్ పూర్తీ చేయడం జరిగిందన్నారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పిస్తున్నామన్నారు. జిల్లాలో 1,96,748 జాబ్ కార్డులను పంపిణీ చేశామన్నారు. కరువు మండలాల్లో ఉపాధి హామీలో పనులు కల్పించడంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని దీనిలో భాగంగా గంపలగూడెం, తిరువూరు మండలాల్లో 26,681 జాబ్ కార్డులను పంపిణీచేశామని ఆయా మండలాల్లో 3,639 మంది కుటుంబాలకు వంద రోజుల వరకు పని కల్పించామని రోజుకి సగటు వేతనం సుమారు 260 రూపాయలు కల్పించామన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా జిల్లాలో 195 గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 587 వైద్య శిబిరాలను ఏర్పాటు చేశామని ఈ వైద్య శిబిరాలలో 82,942 మంది ఓపీ నమోదు చేసుకున్నారని వీరిలో డా. వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా 3,215 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించామని వీరిలో అవసరమైన 1,585 మందికి కళ్లజోళ్లు పంపిణీ చేశామన్నారు. 120 మంది రోగులకు క్యాట్రాక్ట్ ఆపరేషన్ అవసరంగా గుర్తించామన్నారు. జిల్లాలో ఇప్పటివరకు 99,416 మందికి డా. వైఎస్సార్ ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేయగా మిగిలిన వాటిని త్వరితగతిన పంపిణీకి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ ఢిల్లీరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా. కె. ఎస్. జవహర్ రెడ్డికి వివరించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్వో వి. శ్రీనివాసరావు, డ్వామా పీడీ సునీత, డీఎంహెచ్ఓ డా.ఎం. సుహాసిని, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డా. జె. సుమన్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జనార్ధనపురంలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ



**నందివాడ,మేజర్ న్యూస్:** బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమానికి విచ్చేసిన గుడివాడ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాముకు జనార్ధనపురం సెంటర్లో టీడీపీ జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు గురువారం ఘన స్వాగతం పలికారు. అనంతరం రాము పార్టీ నాయకులతో కలిసి టీడీపీ జెండా ఎగురవేసి, ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాముకు వీధి వీధినా మంగళ హారతులు, పూలమాలలతో మహిళలు స్వాగతం పలికారు. ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను రాము అడిగి తెలుసుకుంటు,టిడిపి జనసేన మినీ మేనిఫెస్టో అంశాలను ప్రజల కు వివరించారు. వివిధ వర్గాల ప్రజలతో మమేకమవుతున్న రాముకు ప్రజలు సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ప్రజల సమస్యలను పరిష్కరించే ఉద్దేశం వైసిపి ప్రభుత్వానికి,పాలకులకు లేదన్నారు. కుల,మత,వర్గ,పార్టీలకతీతంగా ప్రజల సమస్యల పరిష్కారానికి రెండు,మూడు రోజుల్లో ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తెస్తానని జనార్ధనపురం గ్రామ ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, బూరగడ్డ శ్రీకాంత్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,కొల్లి పెదబాబు,యార్లగడ్డ రవి చాట్రగడ్డ రవి,కాకరాల సురేష్,కొడాలి రామరాజు సింగాల రాధాకృష్ణ,దారం శ్రీనివాసరావు,కలపాల భద్రం,రావూరి ఏడుకొండలు,నిమ్మగడ్డ సత్యసాయి, అందుగుల్ల యేసువాదం, కొల్లి సుధాకర్,రామకురి సాల్మన్,అరికే పూడి రామశాస్త్రి,ప్రభాకర్ రెడ్డి, రాఘవరెడ్డి, వెంకటేశ్వరరావు, నాగరాజు, కృష్ణ, ఉమామహేశ్వర రెడ్డి, అంబేద్కర్ వనం సరళ, వెంకటేష్,బోనం వెంకట్రావు బోనం శీను,రుంజల రవిబాబు, సురేష్ దేశమాల శేఖర్,చిన్న సోమయ్య, గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివా సరావు, శ్రీనివాసరావు, జేమ్స్, రామశెట్టి నవీన్, ఇమ్మిడిశెట్టి భాను, ఈద రవి, రంగారెడ్డి,బొడ్డు గోపి, విజయ్, తలకాల సుధాకర్ నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎ స్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.





## ప్రజలకు అందుబాటులోనికి

# అవసరమైన వైద్యసేవలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోనికి తెచ్చేందుకే వెల్‌నెస్ సెంటర్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబు అన్నారు. శుక్రవారం అవనిగడ్డ సివారు బందలాయి చెరువులో 28.60 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వెల్‌నెస్ సెంటర్‌ను శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు ప్రారంభించి మాట్లాడారు. పేద బడుగు బలహీన వర్గాల వారికి ఉపయోగపడే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సచివాలయ ఏర్పాటు, రైతు భరోసా కేంద్రాలు, వెల్‌నెస్ సెంటర్లు ఏర్పాటు చేయడంతో ప్రజలకు కావలసిన అన్నీ సౌకర్యాలను అందుబాటులోనికి తెచ్చినట్లయిందన్నారు. వెల్‌నెస్ సెంటర్ల ద్వారా 143 రకాల మందులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు ఎప్పుడు అందుబాటులో ఉంటాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాల ద్వారా ఇంటింటికి సర్వే నిర్వహించి రోగులకు అవసరమైన సేవలందిస్తూ ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కమ్మిలి బుచ్చయ్య, నారాయణమ్మ దంపతులు కుమారుడు కృష్ణమూర్తి జ్ఞాపకార్థం భార్య బసవపున్నమ్మ స్థలాన్ని అందచేయగా భవన నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం 4 వ సచివాలయ పరిధిలోని 8 వ వార్డులో జగనన్న సురక్ష కార్యక్రమం రెండల విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి జగనన్న కిట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లాల రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, సర్పంచ్ గౌరుముచ్చు ఉమా, జడ్.పి.టి.సి చింతలపూడీ లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, రాష్ట్ర యువజన విభాగ సంయుక్త కార్యదర్శి గాజుల జయగోపాల్, ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, ఇ.ఒ.పి.ఆర్.డి పి శైలజా కుమారి, పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# దివిసీమలో పెద్ద ఎత్తున రధసప్తమి వేడుకలు







**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో రధసప్తమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని వేకనూరు ఉషాపద్మిని సమేత సూర్యనారాయణ స్వామి వారి దేవాలయంలో శుక్రవారం రధసప్తమి(సూర్య జయంతి) వేడుకలను పురస్కరించుకుని రధసప్తమి వేడుకలు, ఆలయ 14 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఉదయం స్వామి వారికి విశేష అభిషేకాలు, పూజలు, అర్చనలు నిర్వహించి నిజరూప దర్శనం, సూర్య నమస్కారాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారికి అలంకారం సహస్ర నామ పూజలు, శాంతి కళ్యాణం నిర్వహించగా భక్తులు దివిసీమ నలుమూలల నుండి భారీగా తరలివచ్చి స్వామి వారి శాంతి కళ్యాణం తిలకించి తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఆలయ అర్చకులు దివి నరసింహామూర్తి ఆద్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల నడుమ నిర్వహించిన ఈ కార్యక్రమంలో వేద పండితులు 9 మంది పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రధసప్తమి గురించి భక్తులకు వేద పండితులు వివరించారు. సూర్యరధానికి కూర్చిన ఏడు గుర్రాలు ఏడు వారాలకు, 12 చక్రాలు 12 రాశులకు సంకేతాలని వివరించారు. 12 రాశులను పూర్తి చేయడానికి సూర్య రధానికి 1 ఏడాది పడుతుందని, ఒకే సూర్యుడు 12 రూపాలు, 12 పేర్లతో ప్రకాశించడాన్నే ఆ విరాట్ పురుషుడి నేత్రావదాన ప్రభావంగా పరిగణిస్తారు. వేద వ్యాక్యాన్ని అనుసరించి ఉత్తరాయన పుణ్యకాలంలా ఆ సూర్య కాంతిలో జీవితం సాగడం మహా భాగ్యంగా వర్ణిస్తూ ఉత్తరాయనం పుణ్యకాలం కోసమే భీష్మాచార్యులు అంపశయపై ఎదురు చూసినట్లు చెప్పారు. సూర్యనమస్కారాలకు ప్రత్యేక స్థానం ఉందని ఆరోగ్యాన్ని ప్రసాధించే సూర్యుడికి యోగ అభ్యాసం చేసేవారు పెద్ద పీఠ వేస్తారని పండితులు వివరించారు. అనంతరం 20 వేల మంది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించగా ఆలయ ధర్మకర్త తుంగల వీర వసంతరావు భక్తులకు కావలసిన ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.



## చల్లపల్లి ప్రధాన సెంటర్లో ధర్నా చేస్తున్న వామపక్ష నేతలు

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధర కల్పించాలనీ, స్వామినాధన్ కమీషన్ సిఫార్సులను అమలుచేయాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎం. పోలినాయుడు డిమాండ్ చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేఖ నల్లచట్టాలను తక్షణమే రద్దుచేయాలనీ, పార్లమెంటులో ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలనీ, రైతు, కార్మిక సమస్యలపై రైతు.. కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు గ్రామీణ భారత్ బంద్ లో భాగంగా వివిధ పార్టీల నేతలు శుక్రవారం చల్లపల్లి ప్రధాన సెంటర్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలినాయుడు మాట్లాడుతూ, కేంద్రం విద్యుత్ చట్ట సవరణ ద్వారా లక్షల కోట్ల భారాలకు సిద్ధమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థల వాటాల అమ్మకం, ప్రవేటు పరం చేయటం ఆపాలనీ, వ్యవసాయ కార్మికులకు ఉపాధి పని దినాలు 200 రోజులు కల్పించాలనీ, రూ.600 కూలీ ఇవ్వాలనీ, కనీస పెన్షన్ రూ.5వేలు ఇవ్వాలనీ, కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలనీ, దేశంలో రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలనీ, రైతాంగ పోరాటంలో చనిపోయిన రైతులకు ఎక్స్రేషియా ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నేతలు యద్దనపూడి మధు, వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరీముల్లా, ఎంఎల్ పార్టీ నేతలు జన్ను జగన్, పరుచూరి జనార్ధన్, రైతుసంఘం నేత అల్లూరి బాబూరావు, కాంగ్రెస్ నేత మీర్ రిజ్వాన్, చోడాబత్తిన ఆదినారాయణ, కార్మికసంఘాల నేతలు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడ యువతతో-గుడివాడ భవిత



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ యువతతో - గుడివాడ భవిత అనే కార్యక్రమం కింద టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వెనిగండ్ల రాము ముఖాముఖీ సమావేశం నిర్వహించారు. అలంకృత ఫంక్షన్ హాల్లో జరిగిన ఈ సమావేశంలో యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆక్వా యూనివర్సిటీ సాధించేందుకు ప్రయత్నాలు ప్రారంభించినట్టు వెనిగండ్ల ప్రకటించారు. యువతరం శక్తెంటో నాకు నాకు బాగా తెలుసని, అదే శక్తితోనే తానీస్థాయికి వచ్చానని రాము చెప్పారు. గుడివాడ అభివృద్ధికి వెనిగండ్ల రాము విజన్ పై యువకులు ప్రశ్నల వర్షం కురిపించినప్పటికీ ప్రతి ఒక్కరికి సంతృప్తికరమైన సమాధానాలను రాము ఇచ్చారు. దీంతో వెనిగండ్ల రాముకు యువత తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. మీ అంతరంగం తెలుసుకునేందుకే ఈ సమావేశం నిర్వహించానంటు యువతరంతో మమేకమవుతూ సమావేశాన్ని వెనిగండ్ల రాము కొనసాగించారు. అటు విమానాశ్రయం, ఇటు పోర్టుకు సమీపంలో ఉన్న గుడివాడను అన్ని విధాలుగా అభివృద్ధి చేసి తీరుతానని భరోసా ఇచ్చారు. అభివృద్ధి అంటే రోడ్లు వేయడం, త్రాగునీరు అందించడం, మౌలిక వసతులు కల్పించడం కాదని, అది ప్రభుత్వాల కర్తవ్యమని పేర్కొన్నారు. గుడివాడ నియోజకవర్గంలోని యువతరానికి ఉపాధి అవకాశాలు కల్పించడం తన ధ్యేయంగా చెప్పారు. టిడిపి - జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ప్రభుత్వ, ప్రైయివేటు ఉద్యోగాలు తీసుకువస్తామని ఇప్పటికే చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేసినట్టు గుర్తుచేశారు.

# సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ధర్మనిధి, సామూహిక కుంకుమ పూజ



**గన్నవరం (ఉంగుటూరు), ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్ :** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా ఉంగుటూరు మండలం, ఓంద్రుపాడు గ్రామం శ్రీ ఆంజనేయ స్వామి ఆవరణంలో రథసప్తమి సందర్భంగా ధర్మనిధి, సామూహిక కుంకుమ పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గన్నవరం సబ్ డివిజన్ ధర్మ ప్రచారక్ యడవల్లి పాండురంగారావు మాట్లాడుతూ గ్రామ ధార్మిక జట్లు ఆధారంగా చేయవలసిన దేవాలయ కార్యక్రమాల గురించి వివరిస్తూ, మతమార్పిడి ఆపడం, ప్రత్యేక పూజలుజరపడం, మండలంలో 15 సార్లు ఇంటింటి కి ధర్మప్రచారం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని,తెలియజేశారు. సనాతన హిందూసంప్రదాయాలను యువతకు తెలియజేస్తూ, ధర్మ పరిరక్షణలో వారిని భాగస్వాములు చేసేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. అనంతరం ఉంగుటూరు మండల సహా సంయోజిక్ పడమట అర్జున్ రావు. శుక్రవారం ధర్మనిధి సభ్యత్వలో పాల్గొన్నారు. అర్జున్ రావు మాట్లాడుతూ యువతకు హిందూ సంస్కృతి పై అవగాహన కల్పిస్తూ దేశభక్తితో ధర్మ పరిరక్షణకు మా వంతు సహకారంగా సభ్యత్వాన్ని స్వీకరించి అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎస్ ఎఫ్ భజన ప్రముఖులు రాజనాల నాగమల్లేశ్వరమ్మ, గ్రామ భక్తి బృందం తదితరులు పాల్గొన్నారు.

## రైతాంగ కార్మిక సమ్మెకు ఎల్ఐసి ఉద్యోగుల మద్దతు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** రైతంగానికి శాస్త్రీయమైన కనీస మద్దతు ధర, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాల పెంపు, కార్మికులకు కనీస వేతనాలు, ప్రీమియంలపై జీఎస్టీ రద్దు తదితర డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణం సానుకూలంగా పరిష్కరించాలని అఖిల భారత భీమా ఉద్యోగుల సంఘం ఎఐఐఇఎ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ అన్నారు. దేశవ్యాప్త పిలుపుమేరకు డివిజన్ అధ్యక్షుడు జె. సుధాకర్ అధ్యక్షతన జరిగిన నిరసన ప్రదర్శనలో కిషోర్ కుమార్ మాట్లాడుతూ ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం గత తొమ్మిది సంవత్సరాలలో చొరవ చూపలేదని అన్నారు. దేశంలో తొమ్మిదేళ్లలో లక్ష మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని, రైతుల రుణమాఫీ చేయని ప్రభుత్వం, కార్పొరేట్లకు 15 లక్షల కోట్ల రూపాయల పన్ను రాయితీలు ఈ కాలంలో ఇచ్చిందని అన్నారు. తాజా బడ్జెట్లో ఉపాధి కల్పనకు, కార్మికులకు కనీస వేతనాలకు సంబంధించి, పాత పెన్షన్ స్కీం పునరుద్ధరణకు సంబంధించి ఎలాంటి ప్రతిపాదనలు లేవన్నారు. వేతన సవరణ కోసం తాము 18 నెలలు గా ఎదురుచూస్తున్నామని, పార్లమెంటరీ స్థాయీ సంఘం ఇన్సూరెన్స్ ప్రీమి యంలపై జిఎస్టిని తగ్గించాలని సూచించిందని, అయినా ప్రభుత్వంనుంచి సానుకూల నిర్ణయాలు రాలేదని అన్నారు. ఈ నేపథ్యంలో భారత కార్మిక వర్గం, రైతాంగం దేశవ్యాప్త సమ్మె కార్యక్రమానికి బ్యాడ్జెస్ ధరించి, నిరసన ప్రదర్శన నిర్వహించి సంఘీభావం తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్ర మంలో యూనియన్ నేతలు టి. చంద్రపాల్, విఆర్ఎన్ ఠాగూర్, బిహెచ్ మాధుర్, బి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మోడీ మాట.... హాస్టల్స్ బాట



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** మోడీ మాట.. హాస్టల్స్ బాట చెత్రవాస్ సంపర్క్ (హాస్టల్ సందర్శన) కార్యక్రమాన్ని ఎస్.సి మోర్చ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్.సి మోర్చ జాతీయ అధ్యక్షులు లాల్ సింగ్ ఆర్య, రాష్ట్ర అధ్యక్షులు దగ్గుపాటి పురందేశ్వరి, ఎస్.సి మోర్చ రాష్ట్ర అధ్యక్షులు గుడిసేవ దేవానంద్ ఆదేశాల మేరకు మచిలీపట్నం పార్లమెంటు పరిధిలోని అవనిగడ్డ నియోజకవర్గంలో సాంఘీక సంక్షేమ బాలుర, బాలికల వసతి గృహాలను సందర్శించారు. భారతీయ జనతా పార్టీ ఎస్.సి మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాట్రగడ్డ రాజశేఖర్, నియోజకవర్గ బిజెపి కో కన్వినర్ తుంగల వెంకట గిరి, మండల ఉపాధ్యక్షులు శోబిల ఏడుకొండలు, సీనియర్ నాయకులు మునగాల బాలకృష్ణలతో పాటు పలువురు వసతి గృహాలు, సౌకర్యాలను పరిశీలించి హాస్టల్ వార్డెన్లు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ మోడీ సంకల్పం అంబేద్కర్ కలలు కన్న దళితుల యొక్క అభివృద్ధి సంక్షేమం కోసం వేల కోట్లు వెచ్చిస్తున్నారని, దేశ వ్యాప్తంగా 2047 భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఉన్నతంగా ఎదిగి ప్రపంచంలోనే మొదటి స్థానంలో నిలపాలనే సంకల్పంతో పనిచేస్తున్నారని, ఐఎస్, ఐపిఎస్ లాంటి ఉన్నత రంగాల్లో విద్యార్థులఋ చేరుకోవాలనేదే లక్ష్యం అన్నారు. అంబేద్కర్ ఆశయాలు, విద్యార్థుల తల్లిదండ్రుల కలలు నెరవేర్చేలా విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరుగుతుందన్నారు. వసతి గృహాల భవనాలు శిదిలావస్థకు చేరి ప్రమాధకరంగా ఉన్నాయని వాటిని అధికారులు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని, లేనిచో విద్యార్థులు ఇబ్బందులు పడతారని అన్నారు.

## జగన్‌ను సాగనంపడానికి సిద్ధంగా ఉన్నారు



**నందిగామ, ఫిబ్రవరి 16, మేజర్ న్యూస్:** అల్లూరు గ్రామం పడమట ఎస్సి కాలనీలో స్థానిక తెదేపా జనసేన నేతలతో కలసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నిర్వహించారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి దుర్మార్గపు, చేతగాని పరిపాలనకు ముగింపు పలకాల్సిన సమయం వచ్చింది.కులాలు మతాలు ప్రాంతాల మధ్య చిచ్చులు పెడుతూ జగన్మోహన్ రెడ్డి అక్రమ కేసులు పెట్టిస్తూ అన్ని వర్గాల ప్రజలను జగన్మోహన్ రెడ్డి అణగదొక్కాడు.తాడేపల్లి ప్యాలెస్ పిల్లి వచ్చే ఎన్నికలలో ఓట్ల కోసం తన దొంగల ముఠాతో మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి సిద్ధం అయ్యారు. యువత నిరుద్యోగులై రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోతున్నారు.మళ్లీ రాష్ట్రం బాగుపడాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే తప్ప మార్గం లేదని ప్రజలు గ్రహిస్తున్నారు. సిద్ధం అంటున్న జగన్ రెడ్డి మాటలకు రాష్ట్ర ప్రజానీకం ఆయనను ఇంటికి సాగనంపడానికి రెడీగా ఉన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్ట ఏర్పాట్లు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు మార్గదర్శకాలకు అనుగుణంగా పటిష్టమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.ఢిల్లీ రావు తెలిపారు. రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనా శుక్రవారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సన్నద్ధతపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు, నగర పోలీస్ కమిషనర్ కాంతి రాణా టాటా, డీసీపీ కృష్ణకాంత్ పాటిల్, కేఆర్సీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయిలతో కలిసి హాజరయ్యారు. పారదర్శకంగా, స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టవలసిన ఏర్పాట్లపై సీఈవో మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. తుది ఓటర్ల జాబితా ప్రకటించిన నాటి నుండి వివిధ ఫారాల పరిష్కారం, పోలింగ్ కేంద్రాలలో కనీస వసతుల కల్పన, ఈవియంలను భద్రపరచేందుకు స్ట్రాంగ్ రూములు, లెక్కింపు కేంద్రాలలో ఏర్పాట్లు, అధికారులు, సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు, భద్రతా సిబ్బందికి శిక్షణ, నియోజకవర్గాల వారీగా రూట్లు, అవసరమైన వాహనాలు తదితర అంశాలపై చేపట్టిన ఏర్పాట్లను రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ ముఖేష్ కుమార్ మీనాకు వివరించారు. అనంతరం కలెక్టర్ ఢిల్లీరావు అధికారులతో మాట్లాడుతూ జిల్లాలోని అన్ని శాఖలకు చెందిన డ్రాయింగ్ ఆఫీసర్లు శాఖకు చెందిన ఉద్యోగస్తుల వివరాలను ఎంప్లాయిస్ డేటా వెబ్ సైట్ లో అప్లోడ్ చేయాలన్నారు. ఇంకనూ అప్లోడ్ ప్రక్రియ పూర్తిచేయని అధికారులు రేపటిలోగా వివరాలను నమోదు చేయాలనీ, నిర్లక్ష్యం వహించే అధికారులపై ఎన్నికల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు.




## సహజ వనరులను సైతం కార్పోరేట్ల పరం చేస్తున్న మోడీని గద్దెదించాలి : వామపక్షాలు

**గుడివాడ, మేజర్ న్యూస్ :** సహజ వనరులను సైతం కార్పోరేట్ల పరం చేస్తున్న మోడీని వెంటనే గద్దెదించాలన్న డిమాండుతో వామపక్ష పార్టీలు శుక్రవారం ఆందోళన చేపట్టాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఆర్సీపీ రెడ్డి, సీపీఐ నాయకులు గుడపాటి ప్రకాష్ బాబు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం కార్పొరేట్ల అభ్యున్నతే లక్ష్యంగా పనిచేస్తున్నారు విమర్శించారు. కార్మిక, రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మానుకోవాలని హెచ్చరిస్తూ కార్మికులు, రైతులతో కలిసి పట్టణంలో ర్యాలీ నిర్వహించి ఆర్టీఓ కార్యాలయం ఏఒ బాలజీకి వినతిపత్రం అందజేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులు వెంటనే అమలుచేసి రైతుల డిమాండ్లను నేరవెర్చాలన్నారు. ఆర్ఎస్ఎస్ సిద్ధాంతాలను అమలుచేస్తూ లౌకిక భరత్ను మతరాజ్యంగా మార్చాలని బీజేపీ ప్రయత్నిస్తుందన్నారు. వచ్చేఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించకపోతే దేశం అల్లకల్లోలం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రైతు నాయకులు కల్లగుళ్ళ సబ్రహమనేశ్వర రావు, గుత్తా చంటి, చింతలూరు సత్యన్నారాయణ, కె లక్ష్మణరావు, కొండా, అరుణ, జోన్స్, వీరయ్య, రజనీ తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండండి





**మొవ్వ మేజర్ న్యూస్:** సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పామర్రు సీఐ వి.సుభాకర్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం కూచిపూడి పోలీస్ స్టేషన్లో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు వాడకం అధికమైన నేపథ్యంలో సైబర్ మోసాలు అధికమయ్యాన్నారు. ఫోన్లో అపరచిత మెసేజ్ లు వస్తే క్లిక్ చేయరాదని అన్నారు. సైబర్ నేరగాళ్లు ప్రజలను మోసం చేసేందుకు గిఫ్ట్, క్విజ్, వంటి ఆశ చూపి ఆకర్షించి మోసం చేయదానికి సైబర్ నేరస్తులు ప్రయత్నిస్తారని తెలిపారు. ఓటిపి, కేవైసీ బ్యాంకు నుంచి ఫోన్ చేస్తున్నావని చెప్పి అకౌంట్ లో ఉన్న సొమ్మును చోరీ చేస్తారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎవరైనా అపరిచిత వ్యక్తులు ఇలాంటి మోసాలకు పాల్పడితే వెంటనే 1930 హెల్ప్ లైన్‌కి ఫోన్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. హెల్ప్ లైన్ ఫోన్ నెంబర్ 24 గంటలు పనిచేస్తుందని సీఐ సుభాకర్ తెలిపారు. కూచిపూడి ఎస్సై శ్రీనివాస్ ఉన్నారు. తొలుత జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పి పర్యవేక్షణలో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అయ్యంకి, పెదపూడి, కారకంపాడు, పెదపూడి కూచిపూడి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సీఐ ఎస్ఐలు సందర్శించి సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు.





# ప్రజల ఆరోగ్యమే ధ్యేయం

### డాక్టర్ వీ శ్రావణ్ కుమార్



**విజయవాడ, మేజర్ న్యూస్ :** ప్రజల ఆరోగ్యమే ధ్యేయంగా నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలనే ప్రజావైద్యశాల 3 వ బ్రాంచ్ ప్రారంభించినట్లు ఆ సంస్థ ఎం డీ డాక్టర్ వీ శ్రావణ్ కుమార్ తెలిపారు. ప్రజావైద్యశాల ప్రారంభోత్సవం సందర్భంగా నిష్ణాతులైన వైద్యులచే మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు. మెడికల్ క్యాంపు కి విశేష స్పందన వచ్చింది. సుమారు 300 పైగా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. అన్ని రాజకీయ నాయకుల ప్రముఖులు పాల్గొని ప్రజావైద్యశాల ఎం డీ శ్రావణ్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపారు. పాల్గొన్న వారిలో నగర్ ప్రథమ పౌరురాలు, విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, వై.ఎస్.ఆర్ సిపి పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జ్ ఆసిఫ్, జనసేన అభ్యర్థి పోతిన మహేష్, బీజేపీ నాయకులు అడ్డూరి శ్రీరామ్, టీడీపీ నాయకులు ఎం.ఎస్ బేగ్ , కార్పొరేటర్ మరుపిళ్ల రాజేష్, బోయి సత్తిబాబు పాల్గొన్నారు.

# ఐడిబిఐ బ్యాంక్ నాలుగవ శాఖ ప్రారంభం



**విజయవాడ, మేజర్ న్యూస్ :** విజయవాడ వన్ టౌన్ లో ఐడిబిఐ నాల్గవ శాఖను శుక్రవారం ఐడిబిఐ చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా చీఫ్ జనరల్ మేనేజర్ శరత్ కామత్, జోనల్ మేనే జర్ వి. వాసుదేవన్ తదితరులు జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శరత్ కామత్, వాసుదేవన్ మీడియాతో మాట్లాడుతూ మంచి ప్రజాదరణతో ఐడిబిఐ బ్యాంకు నడుస్తుందని చెప్పారు. విజయవాడలో పోరంకి వద్ద, స్టెల్లా కాలేజ్ వద్ద, గవర్నర్ పేటలోనూ తమకు బ్రాంచ్ లు ఉన్నాయని చెప్పారు . వ్యాపార వాణిజ్య వర్గాలు ఎక్కువగా ఉండే వన్ టౌన్ ప్రాంతంలో ఈ నాలుగో బ్రాంచ్ ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇక్కడి బ్యాంక్ సేవలను వినియోగించుకోవాలని వ్యాపార వాణిజ్య వర్గాలను వారు కోరారు. ఐడిబిఐ బ్యాంకుకు దేశవ్యాప్తంగా 1970 కి పైగా శాఖలు ఉన్నాయని, 2.78 లక్షల కోట్ల డిపాజిట్లు ఉన్నాయని చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో ఐదు వేల కోట్ల నెట్ ప్రాఫిట్ లక్ష్యంగా బ్యాంకు పురోగమిస్తుందని, డిసెంబర్ వరకు నాలుగు వేల కోట్ల రూపాయల నెట్ ప్రాఫిట్‌ను సాధించడం జరిగిందని వారు వివరించారు. కొత్తగా 300 రోజుల డిపాజిట్ల పథకాన్ని ప్రారంభించామని దీనిలో 7.05% వడ్డీ ఇస్తామని, సీనియర్ సిటిజన్లకు 7.55% వడ్డీని అందజేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో ఐడిబిఐ రీజినల్ మేనేజర్ సాయి కృష్ణ, నూతన వన్ టౌన్ బ్రాంచ్ మేనేజర్ మాదాసు అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు. కాగా గోల్డ్ మెడల్ సంస్థ డైరెక్టర్ ప్రవీణ్ కుమార్ జైన్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో కృష్ణవేణి హోల్సేల్ క్లాత్ మర్చంట్స్ ప్రెసిడెంట్ బచ్చు ప్రసాద్, బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ వడ్డి సురేంద్రబాబు, ఆపరేషనల్ మేనేజర్ తుమ్ముపూడి శిరీష, బ్యాంకు ఉద్యోగులు, ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

# జొన్నపాడులో రెండో రోజు బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారంటీ





**నందివాడ మేజర్ న్యూస్:** మండలంలో జనార్ధనపురం, నూతలపాడు గ్రామంలో శుక్రవారం బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమాన్ని గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము ప్రారంభించారు. బద్ధలవుతున్న అధికార పార్టీ కంచుకోటలు మొన్న లింగవరం, నేడు జనార్ధనపురం, నూతలపాడు. చిన్నా పెద్ద అనే వ్యత్యాసం లేకుండా రాముకు రైతులు యువత మహిళలు మద్దతు తెలియజేశారు. నూతలపాడు గ్రామ ప్రజలు రాత్రైన రాము రాక కోసం ఎదురుచూసి, ఆయనకు ఆప్యాయ స్వాగతం పలికారు. గత నాలుగున్నరేళ్లుగా తమను పట్టించుకునే వారు లేరంటూ తమ సమస్యలను రాము వివరించారు. వివిధ వర్గాల ప్రజానీకంతో మమేకమవుతు రెండో రోజు పర్యటనను అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి నూతలపాడు గ్రామంలో ఇంటింటికి టిడిపి కార్యక్రమాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ శుక్రవారం జనార్ధనపురం గ్రామస్తులు చూపిన ఆదరణను ఎన్నటికీ మరువను, వైసీపీ అంతం ఎంత దూరంలోనో లేదు. ఏ ఇంటికెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చేసిన అరాచకాలను ప్రజలే మాకు వివరిస్తున్నారన్నారు. గుడివాడలో వ్యవస్థలన్నింటినీ నిర్వీర్యం చేసి, అమాయక ప్రజల వద్ద ఎమ్మెల్యే అనుచరులు కొట్టుకు తింటున్నారన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో తామంతా అండగా ఉండి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్,అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, మండల టీడీపీ అధ్యక్షుడుదానేటి సన్యాసిరావు, కొల్లి పెదబాబు ,యార్లగడ్డ రవి చాట్రగడ్డ రవి ,కాకరాల సురేష్ ,కొడాలి రామరాజు సింగాల రాధాకృష్ణ ,దారం శ్రీనివాసరావు,కలపాల భద్రం, సింగవరపు ప్రభాకర్, రావూరి ఏడుకొండలు, నిమ్మగడ్డ సత్యసాయి,అందుగుల్ల యేసువాదం, కొల్లి సుధాకర్, రామకురి సాల్మన్,అరికె పూడి రామశాస్త్రి, కాటూరి ఏసు పాదం, మసిముక్కు వేణు, వెంకటేశ్వరరావు, తాతినేని మురళీకృష్ణ, కంచర్ల సుధాకర్, సూరపనేని సురేష్, లింగం చిట్టిబాబు,రాఘవరెడ్డి, గూడపాటి వెంకటేశ్వరరావు,మేకల నాగరాజు, నేతూరి కృష్ణ,సరిపల్లి ఉమామహేశ్వర రెడ్డి,దుమ్మునంపల్లి అంబేద్కర్,బోనం సరళ,బోనం వెంకటేష్,బోనం వెంకట్రావు,బోనం శీను ,రుంజల రవిబాబు, కొల్లు రమ్య,వేముల సురేష్, దేశమాల శేఖర్,గుడాపాటి చిన్న సోమయ్య, దాసరి దావీదు, రేమల్లి సురేష్,గుడివాడ జనసేన అధ్యక్షుడు మజ్జి శ్రీనివాసరావు, శ్రీనివాసరావు,జేమ్స్ ,రామశెట్టి నవీన్,ఇమ్మిడిశెట్టి భాను,ఈద రవి,రంగారెడ్డి,బొద్దు గోపి,బొద్దు విజయ్,తలకాల సుధాకర్, నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.